హోమ్యో పతిక్
మందులు
భారత్ హోమ్యోఫార్మశీ
పోస్టు బాక్సు-88. లక్నో.
ఆంధ్రజిల్లాలకు ఏజంట్లు:
Dr. E Ramagopala Rao.,
ఓటీ హోమియోపాథ్స్.
గుడివాడ (కృష్ణాజిల్లా)

ఆంధ్రపత్రిక.

316404

జాతకఫలములు
జననతేది, జన్మకాలఘటియలుగాని, ప్రస్తుత వయస్సుతో 2 అరచేతుల ముద్రలుగాని పంపినచో జాతకుని ఆయుర్దాయము: శత్రుపీడలు, సంతానము ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 అవు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకు గాని, 1 సం॥ వరకు మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 అగును.
మేనేజరు, శ్రీ ఆంధ్రజ్యోతిషాలయం,
గోపాలపురము.
(వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

The Andhra Patrika, Madras. | Regd. No: 1118. | Vol 32. | MONDAY, 4th June, 1945. | No. 53. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

"సిరియా అల్లరులకు బ్రిటిష్ ఏజెంట్లే కారకులు:" డీగాల్ ఆరోపణ

"వీటో" సమస్యపై ఫ్రిస్కోలో తర్జనభర్జన

తిరిగి చర్చజరగాలని రష్యా సూచన:

మిగతా అగ్రరాజ్య ప్రతినిధుల ఆశాభంగం

శాన్ ఫ్రాన్సిస్కో, జూను 2: ప్రపంచ భద్రతామండలిలో పర్మనెంటు సభ్యత్వం గల ఐదు పెద్ద రాజ్యాలు అనగా, అమెరికా ఇంగ్లండు, రష్యా, చైనా, ఫ్రాన్సులకు వీటో అధికారం ఉండవలెనా అక్కరలేదా అనే విషయమై శాన్ ఫ్రాన్సిస్కో సభలో ఇదమిత్థమని తీర్మాన నిర్ణయము కాలేదు. అందువల్ల సంయుక్తరాజ్యాల సభా వ్యవహారములు యీమధ్య స్థంభించాయి. వీటో సమస్యనుగూర్చి తిరిగి చర్చ ఉపక్రమింపవలెనని రష్యాకోరింది.

ప్రపంచ భద్రతామండలిలో పైజెప్పిన 5 పెద్ద రాజ్యాలు పర్మనెంటు సభ్యులు. వీరుగాక, అస్థిర సభ్యులుగా మరొక 6 రాజ్యాలవారు ఉంటారు మొత్తము 11 సభ్యులుగల యీ భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానం చేయబడినప్పుడు ఆ తీర్మానములను పైజెప్పిన అయిదు రాజ్యాలవారిలో ఎవరైనా నిరాకరిస్తే ఆ తీర్మాన నిర్ణయమును అమలు జరుపకూడదు. రెండు రాజ్యాలకు సంబంధించినప్పుడు ఆ తగాదా పరిష్కారమునకై సైనిక బలప్రయోగమును ప్రయోగించవలెనని ప్రపంచ భద్రతామండలి తీర్మానింపవచ్చును. లేదా సౌమ్యంగా సంప్రతింపులు రాయబారములు చర్చలు సాగించి పరిష్కారం చేయవలెనని తీర్మానించవచ్చును. కాని, పైజెప్పిన అయిదు పెద్దరాజ్యాల వారెవరైన అట్టి తీర్మానమునకు ప్రతికూలురగా నున్నయెడల, ఆ తీర్మానమును త్రోసివేయుటకు అనగా 'వీటో' చేయుటకు వారికి అధికారముండవలెను. అయిదు పెద్దరాజ్యాలవారిలో ఎవరైనా వీటో చేస్తే ప్రపంచ భద్రతామండలి ఆ తీర్మానమును అమలుజరుపకూడదు.

పెద్దరాజ్యాలవారి వీటో అధికారము సైనికచర్యల గూర్చిన తీర్మాన విషయములోనే ఉండవలెననియు లేక సౌమ్యపరిష్కార పద్ధతిని గూర్చిన తీర్మానవిషయములో ఉండకూడదనియు అమెరికా బ్రిటనులు వాదించాయి.

వీటో అధికారము ఏ సందర్భంలో ఏవిధంగా ప్రపంచభద్రతా మండలిలోని పెద్దరాజ్యాలవారు చలాయించ వలెనే విషయములో ధర్మసందేహము నివర్తి కాలేదు. ఈ సమస్యను తిరిగి సాంగోపాంగంగా చర్చించి తర్జన భర్జన చేయవలెనని రష్యాకోరింది.

గతరాత్రి బ్రిటను, అమెరికా, చైనా, ఫ్రాన్సు ప్రతినిధులు సమావేశమై ఏకాభిప్రాయమునకు రావలెనని సమాలోచనలు జరిపిరి. వీటో అధికారసమస్య పరిష్కారం అయితే, యితర చిల్లర సమస్యలన్నీ కూడా పరిష్కారమగుటకు మార్గము కన్పించగలదు. అనేక చిల్లర సమస్యలు ఇంకా పరిష్కారం కావలసియున్నప్పటికీ జూనునెల మధ్యకు సంయుక్త రాజ్యాల సభ సమాప్తం కావచ్చునని ఫ్రిస్కో సభకు వచ్చిన ప్రతినిధులందరూ ఆశించుచున్నారు.

రష్యా ప్రతినిధివర్గ నాయకుడగు ఆండ్రూ గ్రోమికోగారు వీటో అధికారం విషయంలో రష్యా ప్రభుత్వాభిప్రాయములను విశదీకరిస్తూ అమెరికా, బ్రిటను, చైనా, ఫ్రాన్సు ప్రతినిధులకు ఒక లేఖను అందజేశారు. అందులో యీ క్రింది విషయములను వివరించినట్లుగా తెలియుచున్నది.

ఏదైనా అంతర్జాతీయ తగాదా విషయంలో ప్రపంచ భద్రతామండలిలోని ఐదు పెద్దరాజ్యాలవారు ఏకాభిప్రాయులై కర్తవ్యమును నిర్ణయించవలసియున్నట్లు, ఆ నిర్ణయమును అక్షేపిస్తూ ఎవరైనా ప్రపంచ భద్రతా మండలికి మహజర్లు పెట్టుకొన్నప్పటికి అట్టి మహజర్లనాధ్యాయములను కూడా ప్రపంచ భద్రతా మండలి స్వీకరించి చర్చలు చేయకూడదు.

ప్రపంచ భద్రతామండలి ఏ కర్తవ్యమునైనా ఇదివిధమని నిర్ణయించినప్పుడు అయిదు పెద్ద రాజ్యాలవారిలో ఏ రాజ్యమైనను ఆ నిర్ణయమును త్రోసివేయుటకును రద్దు చేయుటకును అధికారం కలిగియుండవలెను.

వీటో అధికారం ఇంత విపరీతంగా ఉండకూడదని బ్రిటను వాదించింది.

ప్రపంచశాంతిరక్షణ సంస్థ ఏదైనా అంతర్జాతీయ వివాదములను అణచివేయుటకై సైనిక దండయాత్రను ప్రపంచశాంతి రక్షణ సంస్థచేయవచ్చును. అంగుళీకుడు ప్రపంచశాంతి రక్షణసంస్థకు కావలసిన సైన్యమును అందులో సభ్యత్వం గల రాజ్యాలవారు సప్లయిచేయవలెను. ఆవిషయమును అయిదు పెద్దరాజ్యాలవారు అంగీకరించుచు ఒక్కొక సభ్యరాజ్యము ఎంతసేనను సప్లయిచేయవలెనో ప్రపంచ భద్రతా మండలితో ఖరారు చేసికోవలెనని ఆస్ట్రేలియా ప్రభుత్వం ఒకసలహా సూచించింది.

అమెరికను ప్రతినిధి మరొక పద్ధతి సూచించాడు. ప్రపంచ సమితిలో చేరిన రాజ్యాలలో ఒక్కొక్క రాజ్యం మిగిలిన రాజ్యాలతో వేర్వేరుగా యీ సైన్యం సప్లయి విషయములలో ఒప్పందికలను వ్రాసికొనడం మంచిది.

కాని అనేక రాజ్యాలతో అనేక ఒప్పందపడికలను వ్రాసికొనడంకంటె ప్రపంచ సమితితో ఒక్కటే ఖరారు వ్రాసికొనడం ఉత్తమమని పెక్కురాజ్యాల ప్రతినిధులు అభిప్రాయంగా ఉంది.

60 కోట్ల పరాధీన ప్రజలకు స్వాతంత్ర్యం యివ్వాలి

ఫిలిప్పయిను దీవుల ప్రతినిధియగు జనరలు కాగ్లో రామ్యాలోగారు శుక్రవారం నాడు యిలా అన్నారు.

ప్రపంచంలో 60 కోట్ల ప్రజలు పరాధీనులయున్నారు. వారందరికి స్వాతంత్ర్యము కొనసంగుటకు ప్రపంచసమితి దీక్ష వహించి పూనుకోవలెను. ప్రపంచ సమితి ప్రణాళికలలో యీ ప్రతిజ్ఞ చేయాలి. ఈ విషయమై నేను ఫ్రిస్కో సభ సాధారణ సమావేశంలో వాదించదలచుకొన్నాను.

ప్రపంచప్రణాళికలోని మొదటి భాగంలో యీ ప్రతిజ్ఞను ఉపసంహరించి రెండోభాగంలో ధర్మకర్తృత్వమునుగూర్చిన భాగంలో పొందుపరచవలెనన్నారు. కాని, ప్రపంచజాతుల స్వాతంత్ర్యమునుగూర్చిన ఆశయసూత్రం మొదటిభాగంలోనే చేర్చిరి.

నేను ఫిలిప్పయిను దీవుల స్వాతంత్ర్యాన్నిగూర్చి మాట్లాడుటలేదు. ఎందుకంటే ఫిలిప్పయిను దీవులకు స్వాతంత్ర్యం స్థిర నిర్ణయమైనది. ఇంకా ప్రపంచంలో 60 కోట్ల ప్రజలు స్వాతంత్ర్యం లేకుండా ఉన్నారు. వారికర్తృత్వం విశాలంపొందడానికి స్వాతంత్ర్యం కావాలి. యీ ప్రజా స్వాతంత్ర్యం కోసమే యీ మహాసంగ్రామం జరిగింది.

ఫ్రిస్కో సభకు ట్రూమనుగారి ప్రయాణం

ఫ్రిస్కో సభ జూను 6 తేది నాటికి, సమాప్తమగుననియు ఆ నాటికి అమెరికా ప్రెసిడెంటగు ట్రూమనుగారు, ఫ్రిస్కో సభకు వెళ్లి సభను ముగించుచు ఉపన్యాసము చేయవలెనని సంకల్పించారు కాని, జూను 6 తేది నాటికి సభ పూర్తిఅయేటట్లుగా లేదు. అందువల్ల సభ ఎప్పుడు సమాప్తి కానున్నదో అప్పటికి ట్రూమనుగారు సాన్ ఫ్రాన్సిస్కోకు వెళ్లి ఉపన్యసిస్తారు.

మన సంప్రదాయాలకు, సంస్కృతికి అనుగుణమైన "స్వదేశీ రాజ్యాంగం"

మహాత్ముని సహాయంతో అగర్వాలాగారు తయారుచేస్తారు

పంచగనీ, జూన్ 2: 'గాంధి పథకము' అను గ్రంథమును రచియించియుండిన శ్రీ ఎన్. ఎన్. అగర్వాలాగారు నేడు గాంధిమహాత్ముని సందర్శించి వారితో భారత సంప్రదాయములపైనను, విజ్ఞానముపైనను ఆధారపడు అచ్చమైన 'స్వదేశీ' రాజ్యాంగవిధానమును తయారుచేయు విషయమై ఒక గంటసేపు చర్చించిరి. ఈ ఉద్దేశ్యమును మహాత్ముడు ఆమోదించెను. ఇట్టి రాజ్యాంగవిధాన ప్రధాన సూత్రముల విషయమున అగర్వాలాగారికి మార్గదర్శకుడు మహాత్ముడు వాగ్దానమొసంగెను.

ఇందువిషయమై పత్రికా ప్రతినిధితో మాటాడుచు అగర్వాలాగారిట్లు చెప్పిరి: ఈ రాజ్యాంగవిధానమునకు 'గాంధేయ రాజ్యాంగ విధానము' అని నామకరణము గావింప సంకల్పించుచున్నాను. ఈ రాజ్యాంగవిధానమునను గ్రామము ఆధారభూతంగా ఉండును. నీతి నమనుసరించి అధికారము ఒక్కచో కేంద్రీకృతమగకార దేశ మందంతట పరచబడును. రాజకీయాధికారములు స్వతంత్ర గ్రామ సంఘములలదీనమైయుండును. కేంద్ర ప్రభుత్వ మొకటి యుండుననుట నిస్సందేహము. కాని గాంధి మహాత్ముని ఆశయములను నడుసరించు రాజ్యాంగవిధానము 'సాధ్యమైనంత తక్కువగా పరిపాలనాధికారము నెరుపు ప్రభుత్వము అత్యుత్తమమైనది' అనుసూక్తిపై ఆధారపడియుండును.

జులైలో మహాత్ముడు వార్ధా చేరునప్పుడు తన రాజ్యాంగ విధాన ప్రధానసూత్రములను వారికి నివేదింపవలెనని అగర్వాలాగారు ఆశించుచున్నారు. (అ. ప్రె.)

హాన్స్ రాటర్ ఖైదీగా చిక్కాడు

డచ్చి రేడియో ప్రకటన

లండను, జూన్ 2: హాలెండులో నాజీ గస్టాపో దళాధిపతిగా పనిచేసిన జనరల్ హాన్స్ రాటర్ జర్మనీలో ఖైదీగా చిక్కాడని డచ్చి రేడియో ప్రకటిస్తున్నది.

అమెరికా కు కాలనీల ఆశ

పసిఫిక్ యుద్ధం అంతరార్థం

లండను, జూను 2: పసిఫికులో కాలనీలు పొందాలనే ఉద్దేశ్యంతో అమెరికా దేశం పసిఫిక్ యుద్ధం సాగిస్తోందని అనటానికి ఆధారాలు ఎక్కువగా కన్పిస్తున్నాయని ఇవ్నింగ్ స్టాండర్డ్ అనే సోవియటు పార్టీ పత్రికకు ఆ పత్రిక సాన్ ఫ్రాన్సిస్కో విలేఖరి వ్రాశాడు. ఈ విషయం మాస్కో రేడియో యీ రాత్రి చెల్లడి చేసింది.

పెసిఫిక్ దీవులు అమెరికా కాలనీలు కావాలని పత్రికలలోను సభలలోను రాజకీయవర్గాలలోను తీవ్రంగా ప్రచారం జరుగుచున్నదట. ఇతర విధమైన పరిష్కారం అసంభవమని ప్రజాభిప్రాయం. ఆసియా ఖండంలో కాలనీలను ఆశించటానికి బరులు అక్కడి ప్రజల స్వాతంత్ర్యానికి అమెరికా పాటుపడితే మంచిదని లాటిమన్ చేసిన విమర్శకు నేడు విరుద్ధంగా అమెరికనుల ప్రచారం సాగుతోందని ఇవ్నింగ్ స్టాండర్డ్ విలేఖరి అంటున్నాడు. రాయిటరు.

త్రైరాజ్యసభలో ఈసమస్యపై చర్చకు ఫ్రాన్సు ఒప్పుకోదట

బ్రిటిష్ సైనికులు 6 లక్షలమంది వుండగా ఫ్రెంచిసైనికులు 5 వేల మందేనని వివరణ

'చర్చిల్ ప్రకటన అందకపూర్వమే కాల్పులు విరమించారు'

పారిస్, జూన్ 2: "బ్రిటిషుప్రతిపాదనను అనుసరించి సిరియా సమస్యను మూడురాజ్యాల సమావేశములో చర్చించుటకు ఫ్రాన్స్ సమ్మతింపదు." అని జనరల్ డిగాల్ స్పష్టంచేసినాడు. సిరియా అల్లరులకు బ్రిటిషు ఏజెంట్ల ప్రోద్బలమే కారణం అని కూడా ఈయన ప్రకటించినాడు.

చర్చిల్ విజ్ఞప్తి తనకు అందకపూర్వమే తాను కాల్పులను ఆపవలసిందని లెవాంట్ రాజ్యాలలోని ఫ్రెంచిసేనానికి ఉత్తరువులు పంపినట్లు డిగాల్ పత్రికావిలేఖరులకు తెలియజేసినాడు.

ఒక్క సిరియా, లెబనాన్‌ల విషయమేగాక, యావత్తు అరబ్ రాజ్యాల సమస్యలను చర్చించడానికి ఫ్రాన్స్ సిద్ధంగా ఉన్నదని డిగాల్ ప్రకటించినాడు.

సిరియన్ రక్షకభటులు, ప్రజలు, బ్రిటిషు ఆయుధములతో ఫ్రెంచి సైనికులపై యుద్ధం ప్రారంభించినారనీ, బ్రిటన్ ఇంకా ఇక్కడ (సిరియా, లెబనాన్ దేశములలో) 600,000 సైనికులను అట్టే వుంచిందనీ ఫ్రెంచిప్రధాని డిగాల్ ఆక్షేపించారు. ఫ్రాన్స్ 5,000 మంది సైనికులను మాత్రం ఇక్కడవుంచి మిగిలినవారి నందరినీ ఉపసంహరించుకున్నదని ఈయన నివేదించినాడు.

లండన్ పత్రికల ఆశలు

లండన్, జూన్ 2: జనరల్ డిగాల్ లండన్ సంప్రతింపులకు వచ్చే ధోరణిలో లేనట్లు పారిస్ వర్గాలవారు భావించుచూవున్నా లండన్ పత్రికలు మాత్రం డిగాల్ లండన్ రావచ్చునని ఆశిస్తూ వున్నవి. డిగాల్ స్వయంగా సమావేశానికి వస్తే బ్రిటిష్ ప్రధాని చర్చిల్ అమెరికా అధ్యక్షుడు ప్రతినిధి డేవిస్, జనరల్ డిగాల్ మధ్యనే సంప్రతింపులు జరుగుతవని డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక వ్రాస్తూఉన్నది. ఒక్క డెయిలీ హెరాల్డు తక్క మిగిలిన బ్రిటిష్ పత్రికలు అన్నీ సిరియా లెబనాన్‌లలో కాల్పులువిరమింపబడినందుకు సంతృప్తిని ప్రకటించినవి. బ్రిటన్ అమెరికాలోకి నైపుణా, ఫ్రాన్స్ మరో నైపుణా వుంటి ఈరెండుపక్షాలకూ మధ్య వున్న తీవ్రతరస్థితి తొలగలేదని డెయిలీ హెరాల్డ్ పత్రిక వ్రాసింది.

బ్రిటిష్ప్రధాని సందేశం డిగాల్‌కు అందకపూర్వమే బహిరంగమైనందుకు ఫ్రెంచివర్గాలు అసంతృప్తి చెందినవని బ్రిటిష్ విదేశాంగ కార్యస్థాన ఉద్యోగికి తెలియచేయగా మామూలు లాంఛనాల ప్రకారం ఉత్తరప్రత్యుత్తరాలు జరిగేవరకూ బ్రిటన్ జోక్యం కలిగించుకోకుండా ఉంటూనే బలులేదనియాయన అన్నాడు. బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్ పార్లమెంటులో చర్చిల్ సందేశాన్ని ప్రకటించే సమయానికి డిగాల్‌కు చర్చిల్ పంపిన జాబు ఫ్రెంచి గడ్డమీదనే ఉన్నదని ఈయన తెలిపినాడు. ఫ్రెంచి సిరియా సమస్యమీద రష్యానుంచి వత్తడి వచ్చినదని ఈయన వ్యాఖ్యానించినాడు. బ్రిటన్, అమెరికాలు సమీప ప్రాచ్యంలో శాంతి ఆవశ్యకత విషయంలో ఎలాంటి భావాలను ప్రకటించినా రష్యా కూడా అదే ధోరణిని అనుసరించిందని ఈయన ప్రకటించినాడు.

న్యూ స్టేట్స్‌మన్ విమర్శ

"ఛర్చిల్‌లో మనకు సైనిక సామానిక ఆశ్రయాలు ఉన్నవి. ఛర్చిలను మనం ఏమి కోరుతూ ఉన్నా మోఫ్రాన్స్ సిరియా లెబనాన్‌లనుంచి అదే కోరుతూ వుంది" అని న్యూ స్టేట్స్‌మన్ అండ్ నేషన్ పత్రిక వ్రాసింది.

"పర్షియా-బ్రిటిషు సంబంధాలైనా అంతృప్తికరంగా లేవు. ప్రజలు దాస్యహీనులనే లాగా చేయడానికి మనం రెండు దళాలు విమానాలనుంచి పట్నాలపై బాంబులు వేసినాము. స్థానిక ఫ్రెంచి సేనానులు తమ అధిక ప్రస్తావనలను విరమించుకునే లాగా ఫ్రెంచి ప్రభుత్వంచేత ఈడెన్ చేయించలేకపోతే ఆరబ్ రాజ్యాలు గూడత్తూ అంటుకునేలా అవుపించుచున్నవి" అని ఈ పత్రిక హెచ్చరించింది.

కలకత్తా: కున్మింగ్ టెలిఫోను సౌకర్యం

కున్మింగ్, జూన్ 1: చైనాలోని కున్మింగ్ నగరానికీ, కలకత్తా నగరానికీ మధ్య టెలిఫోను సౌకర్యం ఏర్పాటైంది. చైనాకు త్వరగా సరఫరాలు అందజేయడానికి ఈ సౌకర్యం ఉపయోగపడుతుంది.

సిరియా సమస్య త్రైరాజ్య సంప్రతింపుల ఫలితంగా పరిష్కారం కావాలి అంటే అశేష రాజనీతి చతురత అవసరంఅని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

వెంటనే కాల్పులను విరమించవలసిందని ఫ్రెంచిప్రభుత్వం ఉత్తరువు చేయడం, చర్చిల్ సందేశం పై ఫ్రెంచిపత్రికలు "మృదువుగా"నే విమర్శించడంబట్టి సమస్య సంతృప్తికరంగానే పరిష్కారం కావచ్చునని తోస్తున్నది.

రాజకీయంగానూ, సైనికంగానూ ఫ్రాన్స్ పూర్తిగా ఉపసంహరించుకుంటేనే సిరియా, లెబనాన్‌లు సంతృప్తి

(2 వ పేజీ చూడుడు)

దేశాయి, జిన్నా, సావర్కర్ గార్లకు వైస్రాయి ఆహ్వానం?

తన్మీపథక వివరాలను వేవెల్ ముందు కార్యవర్గసభ్యులకు నివేదించవచ్చు

(యునైటెడ్ ప్రెస్)

లండన్, జూన్ 2: భారతదేశ రాజకీయ నాయకులతో రాజప్రతినిధి సమాలోచనలు పూర్తి అయేవరకూ రాజకీయ ప్రతిష్టంభనను గురించి ఏవిధమైన ప్రకటన వెలువడదని తెలుస్తున్నది. కాంగ్రెసు తరపున భూలాభాయి దేశాయిగారినీ, ముస్లింలీగు తరపున జిన్నాగారినీ, హిందూమహాసభ తరపున వి. డి. సావర్కర్‌గారినీ పిలిపించుకొని వేవెల్ సమాలోచనలు జరుపుతాడని తెలుస్తున్నది.

గాంధి, జిన్నాలతో వైస్రాయి సమాలోచన?

ఇండియన్ యునైటెడ్ ప్రెస్ వార్త ఇంకా ఇలాకూడా తెలియజేస్తున్నది. వైస్రాయి వేవెల్ ఇండియాకు 1 వ తేదీ ఉదయం ప్రయాణమైనాడు. భారత ప్రతిష్టంభన పరిష్కారానికి ఇతడు ఏ ప్రతిపాదనలతో వెళ్లుతున్నది ఎవరికీ స్పష్టంగా తెలియదనే చెప్పవచ్చు. భారతదేశనాయకులు ఈ కొత్తప్రతిపాదనలను ఆమోదించడం పైనే రాజకీయ ఖైదీల విడుదల ఆధారపడి వుంటుందని తెలుస్తున్నది. తన ప్రతిపాదనలను బయటపెట్టడానికి పూర్వం వైస్రాయి గాంధి, జిన్నాలను పిలిపించుకొని సంప్రతిస్తాడేమో నని కొంతమంది ఊహిస్తున్నారు.

లార్డ్ వేవెల్ సోమవారం నాటికి న్యూఢిల్లీ చేరతాడని తెలుస్తున్నది. చేరినతక్షణమే వేవెల్ కార్యవర్గసమావేశం జరిపి, తాను తెచ్చిన పథకాన్ని వారికి వివరించవచ్చు.

భారత ప్రతిష్టంభనాపరిష్కారం విషయంలో తమ సంకల్పం ఎట్టిదో స్పష్టపరుస్తు లండన్, న్యూఢిల్లీలనుంచి ఒకేసారి ప్రకటనలు వెలువడవచ్చు. పార్లమెంటు రద్దు గాకపూర్వమే, బహుశా ఈబున్న వారంనాడే-బ్రిటిష్ప్రభుత్వ ప్రతిపాదనలపై కామన్సుసభలో చర్చజరగవచ్చు.

భారతస్వాతంత్ర్యం: అమెరికనుల వైఖరి

(అమెరికను అసోసియేటెడ్ ప్రెస్)

న్యూయార్కు, జూన్ 2: "ఆసియా అమెరికా ఖండాలు" అనే పత్రిక జూన్ సంచికలో ఎన్. ఎన్. చంద్రశేఖర్ గారు ఇలా వ్రాస్తున్నారు. "సామ్రాజ్యవాదం వల్ల అమెరికనులకు ఏ విధమైన ప్రయోజనమూ లేదు. భారతదేశం స్వతంత్రదేశం కావాలనే అమెరికనులు స్పష్టంగా వాంఛిస్తున్నారు. యుద్ధానంతరం భారతదేశ స్వాతంత్ర్యహక్కు విషయంలో అమెరికనులమధ్య భేదాభిప్రాయం వున్నగి. ఈ మహాసంగ్రామం, భారతదేశంనుంచి సరిగ్గాన వార్తలను రానివ్వక పోవడం, బ్రిటిష్‌వారి ప్రచారం, 'న్యూయార్క్ టైమ్స్' మొదలైన పత్రికలు భారతదేశానికి విరుద్ధంగా ప్రకటనలు చేయడం మొదలైన కారణాలన్నిటివల్లా అమెరికనులలో భేదభావాలు ఏర్పడినవి." బొంబాయినుంచి వెలువడే అమృతలాల్ డి శేశగారి పత్రికల తరపున చంద్రశేఖరుగారు అమెరికాలో ప్రతినిధిగా ఇటీవలనే నియమింపబడినారు.

ప్రతిపాదనలు విఫలమైతే-

"భారతీయులు అతివాద విధానాన్ని అవలంబిస్తారు"

'ఎకనమిస్ట్' పత్రిక హెచ్చరిక

లండన్, జూన్ 2: "ఎకనమిస్ట్" పత్రిక భారతసమస్యను గురించి నేటి సంపాదకీయంలో ఇలా వ్రాసింది. ఇండియా కార్యాలయాన్ని మూసివేసి దాని కార్యకలాపాలను అధినివేశ కార్యాలయానికి మారుస్తామని ఎర్నెస్టు బెవిను గత వారం మాట ఇచ్చాడు. ఇప్పటివరకు కార్మిక పక్షంవారు చేసిన వాగ్దానాలన్నిటిలో దీనిని కొత్తదానిగానే భావించవచ్చు. దీన్ని బ్రిటిష్‌వారు సౌహార్దత భావంతో చేసిన సూచనగానే భారతీయులు భావించవచ్చు. దీనివల్ల ఆచరణలో పెద్దప్రయోజనమేమీ వుండబోదని భారతీయులకు తెలిసిన సంగతే. భారతదేశంలో బ్రిటిషుప్రభుత్వం శేషదళహింసచవలసిన భాగ్యతలు ఉన్నంత వరకూ అధినివేశ రాజ్యాల యెడల అనుసరించే వైఖరికీ, భారతదేశంయెడల అనుసరించే వైఖరికీ భేదం వుండక తప్పదు." వేవెల్ రాయబారాన్ని గురించి ఇదే పత్రిక ఇలా వ్రాస్తున్నది: "పార్లమెంటు ఎన్నికలు జరగబోతున్న ఈ సమయంలో కార్మిక ప్రముఖుల ప్రచారాన్ని అరికట్టడానికి బ్రిటిషు ప్రభుత్వం భారత సమస్య విషయమై ముందు మాపుతో చర్చకు దిగవచ్చు. దీనివల్ల ఫలిత మేమీ లభ్యం కాకపోతే, ఎన్నికలలో చర్చిల్ పక్షానికి కొంత ఆందోళన తప్పదు; భారతసమస్య విషమించకా తప్పదు. భారతదేశంలోని జాతీయ వర్గాలవారు ఈ బ్రిటిషు ఎన్నికలద్వారా విశేష ఫలితాన్ని సాధించాలని ఆశిస్తున్నారు. ఇది దుర్లభమైతే, భారతీయులు అతివాదధోరణిలో ఇప్పటికంటే ఎక్కువ బలవన్నిర్ధారణాలకు దిగవచ్చు. అప్పుడు మనవారు మితవాద దృక్పథంతో ఎంత నిర్మాణాత్మక పద్ధతులను సూచించి నప్పటికీ, భారతీయులు తోసి రాజనడం సంభవిస్తుంది."

"భారతసమస్య పరిష్కారమై తీరాలి"

కాన్సర్వేటివ్ సభ్యుని ప్రకటన

లండన్, జూన్ 2: భారతదేశ ప్రస్తుత స్థితి అటు భారతీయులకూ, ఇటు బ్రిటిషువారికీకూడా అప్రతిష్ఠ మారికేసని ఒక ప్రముఖ కాన్సర్వేటివ్ సభ్యుడు (మాజీ ఆరోగ్య శాఖామంత్రి) కర్నల్ వాల్టర్ ఎలియట్ పేర్కొన్నట్లు రాయిటర్ రాజకీయ విలేఖరి క్లేజర్ నైటన్ తెలియజేస్తున్నాడు. ఈ కాన్సర్వేటివ్ పక్ష సభ్యుడు ఇంకా ఇలాకూడా తెలుపుతున్నాడు: "బ్రిస్ ప్రతిపాదనలు ఆమోదించినా ఆమోదించకపోయినా, పాకిస్థాన్ ఏర్పడినా, ఏర్పడకపోయినా, జపానుయుద్ధం ఇప్పటిలో సమాప్తమైనా, కాకపోయినా, భారతసమస్యను పరిష్కరించకుండా వుండడానికి వీల్లేదు. ఏకోన్నతంగా పరిష్కరించితీరాలి. ఈ సారి వచ్చే ప్రభుత్వం పరిష్కరించవలసిన అతి ప్రధాన సమస్యలలో ఇది ఒకటి."

"డెయిలీ హెరాల్డు" రాజకీయ విలేఖరి ఈ ఉదయం ఇలా వ్రాశాడు. "ప్రస్తుతం వేవెల్ ప్రతిపాదించబోతున్న పథకంలో భారతసమస్యాపరిష్కారానికి రాజప్రతినిధి బ్రిటిషుప్రభుత్వం చాలావరకు అధికారం ఇచ్చింది. ప్రజాపక్ష ప్రతినిధులతో కేంద్రప్రభుత్వ స్థాపనకు స్పష్టమైన భావాలు ఇందులో పొందుపరిచారనే తెలుస్తున్నది. జపానుపై యుద్ధవిజృంభణ సాగిస్తూనే, యుద్ధానంతరం దేశ అభివృద్ధి విశాలమైన ప్రాతిపదికను వేయడంకూడా జరుగుతుందని వినికిడి. వేవెల్ సూచించే పద్ధతి భారతసమస్యను సమగ్రంగా పరిష్కరించడానికి ఉపయుక్తమైనదికాగలదు. వినప్పటికీ భాగ్యతాయుత రాజకీయ పక్షాలవారి ఆమోదాన్ని పొందవచ్చు.

అసఫాలీకి గాంధిజీ తంతి

పంచగని, జూన్ 2: గాంధిజీ అసఫ్ అలీ అనారోగ్యం గురించి ఆందోళన పొందుతూ వున్నారు. ప్రస్తుతస్థితి ఎలా వుందీ తెలియచేయవలసిందిగా గాంధిజీ అసఫ్ అలీకి తంతి ఇచ్చినారు.

జనరల్ ఐసెన్ హోవర్

అబిలీన్ (కాన్సాస్) జూను 3: జనరల్ ఐసెన్ హోవర్ ఈ 16 వ న్యూయార్కుకు వస్తారు, ఈయన స్వగ్రామము అబిలీన్‌లో ఈయనకు ఘనమైన స్వాగతం ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తూవున్నారు.

పూచీ యివ్వబడు
ఉత్తమ తరగతి వజ్రములు
కనీసపు ధరలు
బాపాలాల్ & కంపెనీ (స్థాపితము 1910)
(సరాసరి దిగుమతి చేయువారు)
రత్న బజారు, మద్రాసు.

కమ్యూనిస్టుల దౌర్జన్యం

పెదప్రోలుదీవి ఉదంతం

(స్వకీయవిలేఖరి)

బందరు, మే 31: ఈ జిల్లాలో సంచారం చేస్తున్న రాష్ట్ర కాంగ్రెసు ఎసెంబ్లీ సభ్యులు అవనిగడ్డ తాలూకా పెదప్రోలు దీవిలో నిన్న రాత్రి సభలో ఉపన్యసిస్తూ ఉండగా సుమారుమంది కమ్యూనిస్టులు లాఠీలు పుచ్చుకొని వచ్చి అసెంబ్లీలో తమర్ని కూడా మాట్లాడ నివ్వమని అడిగారు. సభా రీతిగా ఒప్పుకోలేదు. కమ్యూనిస్టులు పోతూ పోతూ కాంగ్రెసువారి యేశ్వరప్రసాదు కృష్ణమూర్తిగారిని కొట్టారు. కాళ్లు, చేతులు, తలమీద దారుణంగా దెబ్బలు తగిలినవి. కృష్ణమూర్తిగారిని అవనిగడ్డ ఆసుపత్రిలో చేర్చారు.

ఉప్పులూరులో దురాగతం

కోమటిగుంటు, తోట్లవల్లూరు బుద్ధవరం కోలవెన్ను వగైరా గ్రామాలనుంచి వచ్చిన వారున్నూ స్థానికులున్నూ సుమారు 50 మంది కమ్యూనిస్టులు మే 29 న ఉప్పులూరు సత్రంవద్ద కబుర్లాడుకొంటున్న రైతుల్లో ఒకరిని అనవసర వాదన కల్పించుకొని తూలనాడి కర్రలతో కొట్టినారు. అడ్డుపోయినవారిని బాదినారు. దురాచారంగా కమ్యూనిస్టులు ఘాటు కాస్త ఎక్కువవారిని అక్కడ కొట్టినారు. 12 మంది రైతులకు బలమైన గాయాలు తగిలినవి. గ్రామంలోని రైతులు అనేకులు పొలాలకు పోయిన సమయంలో యీ దౌర్జన్యం జరిగినది. కూలివాండ్లను తాగించి పంటపెట్టుకొని తిరిగి ఆసామీలు లేకయిండ్లకుపోయి తిట్టినారు. ఇంతిలోగన్న వరంనుంచి కారులో ఆదారినే పోతున్న సబ్ ఇన్ స్పెక్టరు, సర్కిల్ ఇన్ స్పెక్టరు సంగతి తెలిసి 14 మంది కమ్యూనిస్టులు అరెస్టుచేశారు. పారిపోయినవారి ఆరాతీస్తున్నారు. ఈ గ్రామంలో కమ్యూనిస్టు మాట చెల్లటంలేదని ఇలా దండించినట్లు తెలుస్తున్నది. (ఒ వి)

బొంబాయిలో పాలకు అగచాట్లు

మంచిపాలు దొరకడం లేదట

బొంబాయి, జూన్ 2. సరియైన కారణములలో ఆలోచించి లోపరహితమైన పాల సప్లయి, స్కీమును అమలుపరచని కారణమున పసిపిల్లలకు గర్భిణులకు తల్లులకు మంచి పాలను చౌకధరకు అమ్మే స్కీము నిరర్థకమైనవి. కలితీచేసిన నీళ్ళ పాలు అమ్మబడుచున్నది. అదియును లేమను కొలతలకు తక్కువగానే లభిస్తున్నవి. హోటళ్లలో డబ్బా పాలు వాడాలని నిర్బంధం కలదు. అట్టి పాలతో తయారైన పానీయములు సరిగా వ్యాపారం కావడంలేదు. అందువల్ల హోటళ్లవారు చాలా నష్టపడుచున్నారు. విదేశీయ డబ్బాపాలు అమ్ముడుబోవాలని అధికారులు యీ విధంగా నిర్బంధించుచున్నారని ప్రజలు భావిస్తున్నారు. బొంబాయిలో పాలలోటువల్ల కలిగిన యిబ్బందిని తగ్గించాలని అక్కడక్కడ పాల అమ్మకానికి కేంద్రాలు ఏర్పరచినున్ను అధికారులకు యీ విషయంలో సద్దుద్దేశం లేదని అనడం భావ్యం కాదు. ప్రజలైనప్పటికీ యీ వ్యవహారం తప్పక చక్కపెట్టడం అవసరం.

22 వేల మణుగుల బంగాళాదుంపలు పాడైనవి

22 వేల మణుగుల బంగాళాదుంపలు ఒక ప్రభుత్వం గిడ్డంగులో కుళ్లిపోయినవనియు, వాటిని ఒర్లివద్ద రసులుబెట్టారనివార్త తెలిసింది. ఆ ప్రక్కల వస్తువు కాలిపోయి ఉండినపుడు చాలా దుర్వాసనబయల్దేరింది. ప్రజలు దానిని భరించలేక మునిసిపలు హెల్త్ శాఖాధికారులకు ప్రభుత్వ ఆహార శాఖాధికారులకు ఫిర్యాదుచేశారు. అనుమానాన్ని ప్రభుత్వాధికారులు వ్యక్తపరచుచున్నారు.

1944 జైళ్ల నివేదిక

1944 సం॥లో మద్రాసు జైళ్లలో శిక్షకున్న సంఖ్య 1,90,638 నుంచి 1,90,457 కు, సగటు ఖైదీల దైనందిన సంఖ్య 21,221.19 నుంచి 21,012.42 కు పడిపోయింది. సగటు ఖైదీల దైనందిన 5744.99 నుంచి 4862.59 కు పడిపోయింది. 1943 లో మధ్యస్థంగా ఉన్న దైనందిన సంఖ్య 313.48 లేదా 1.33% నుంచి 44 లో 266.04 కు లేదా 1.27% పడిపోయి నందున ఆరోగ్యం గూడా మెరుగైనదనాలి.

పరిశీలన కోసం జైళ్లలో ఉపరి పరిశ్రమ ప్రవేశపెట్టారు. ఉప్పుతయారీ ఎ. ఓ. కాలు ఖైదీలు ఒక టన్ను నుంచి 1½ టన్నుకు హెచ్చించారు.

రిమాండు ఖైదీలు దొరకని చోట్లే నువ్వులమార్పిడి, మిరియాలరసం ఖైదీలకు ఇస్తున్నారు.

ఇండియాను రష్యా ఆకర్షిస్తోంది

భారతదేశానికి స్వాతంత్ర్యం యివ్వకపోతే ప్రమాదం

వాషింగటను, జూను 1: అమెరికాలో కనెక్టికట్ నివాసియున్నూ రిపబ్లికను పార్టీ ప్రతినిధియున్నూ యగు క్లేర్ బూత్ లూస్ సతి ఘంటాపథంగా నేడొక ప్రకటన యిలా చేసింది. భారతదేశానికి ఒక నిర్దిష్టమైన వాయిదా తేదీనాటికి స్వాతంత్ర్యం ఇస్తామని ఇంగ్లాండుకున్నూ అమెరికాయున్నూ వాగ్దానంచేయుటకు జాయింటుగా పూనుకోవలెను. లేకపోయినట్లయితే, మరొక 10 సంవత్సరములలో సోవియటు రష్యాతో భారతదేశం కూడా చేరిపోగలదు. ఈమె భర్తయగు హెన్రీ లూస్ గారు ప్రసంచమంతా పర్యటనం చేసిన పత్రికా సంపాదకులు. సుప్రసిద్ధ నాటకకర్తలు. పత్రికా ప్రచురణలో పేరు మోగినవారు. ఆయన భార్య క్లేర్ బూత్ లూస్ గారు. యీమె లేకెక్చరులో యిండియా ప్రసంగిస్తూ, భారతదేశంలో నేమే గ్రామపంతులలో రవ్వను తప్పనిసరి పక్కవసుచున్నదని చెప్పింది. ఆ మాటలలోని అంతరార్థమును చెప్పవలసినదని రూటరు ప్రతినిధి అడిగితే, ఆమె యిలా చెప్పింది.

రష్యాతో భారతదేశం చేరడం భారతదేశానికి చాలా విపాదకరమైన విషయము. భారతదేశ స్వాతంత్ర్యం కోసం నేను చిరకాలం నుంచీ వాదిస్తున్నాను. భారతదేశ ప్రజల ఆర్థికవికాసమునకు ఆత్మనిర్భరతకు స్వాతంత్ర్యం అవసరం. అంతేకాదు, బ్రిటిషు సామ్రాజ్యమహాభివృద్ధి కూడా భారతదేశానికి స్వాతంత్ర్యం అవసరం. కాని కమ్యూనిజంలో పడిపోకుండ తిరుగుడు పాలగుటవల్ల భారతీయులకు నిజమైన స్వాతంత్ర్యం లభించదు.

భారతదేశంలో కమ్యూనిస్టు విప్లవమును పురికొల్పుటకు, రష్యా దోపిడి మొదలుచున్నదనే విషయంలో మర్మం లేదు. విప్లవమును సాగించవలెనని రష్యా ప్రబోధించుచున్నదని ప్రతిరోజూ ఇండియాలోని కమ్యూనిస్టు పత్రికలు వ్రాస్తున్నాయి. బ్రిటిష్‌వారొసంగిన వాగ్దానాన్ని తిరస్కరించుకొని కమ్యూనిస్టు పత్రికలు యీ ప్రచారం చేస్తున్నాయి.

ఇండియాలో ప్రచారం చేసేనిమిత్తమై కమ్యూనిస్టు ఏజంట్లు రష్యావారిచే కాజానులో తర్ఫీదుకు చేయబడుతున్నారు. 1942 నంవత్సరాలు ఖాలయందు 4 వేల మంది ఉన్నారు. ఈరష్యను ఏజంట్లు ప్రస్తుతం ఇండియా, అరాబియా, ఇరాకు, ఇరానులలో పనిచేస్తున్నారు. మధ్య ప్రాచ్యంలోను సన్నిహిత ప్రాచ్యంలోను కమ్యూనిజమును ప్రతిఘటించేవారికి హానిచెయ్యడమే యీరష్యను ఏజంట్ల పని.

ఇంగ్లాండు న్నూ అమెరికాయున్నూ మరొక గత్యంతరమార్గమును, తారకమంత్రమును ఉపదేశించక పోవుటవల్ల రష్యనుమంత్రమే ప్రబలంగా పని చేస్తోంది. ఇప్పుడైనప్పటికీ, మనము నిజమైన స్వాతంత్ర్యం యిస్తామని వాగ్దానంచేస్తే రష్యను తంత్రమును పడగొట్టగలము. కాని ఆలస్యంచేయడానికి వీలులేదు. కాలహరణమైపోతోంది.

భారతదేశమును సోవియట్‌లో చేరునను సూచన

భారతకమ్యూనిస్టు నాయకుల విమర్శ

'బొంబాయి, జూన్ 2: భారతస్వాతంత్ర్యమునకు బ్రిటను అమెరికాలు నిశ్చయమైన తేదీ నిర్ణయింపనియెడల భారతదేశము సోవియట్ యూనియనులో చేరునని అమెరికను కాంగ్రెసులో కనెక్టికట్ ప్రతినిధి క్లేర్ బూత్ లూస్‌సతి యిటీవల ప్రకటించియుండెను. ఈప్రకటనను నేడు భారతకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి పి. సి. జోషిగారును, కమ్యూనిస్టుపార్టి పత్రికయగు 'పీపిల్సువార్' సంపాదకులు అధికారిగారును తీవ్రముగా విమర్శించిరి. జోషీగారిట్లు చెప్పిరి:

భారతదేశములోను, మధ్యప్రాచ్యములోను పనిచేయుచు కమ్యూనిస్టు ఏజంట్లకు కాజానులో శిక్షణ మొసంగబడుచున్నదని లూస్ సతి చెప్పినమాట సర్వాబద్ధము. 19వ శతాబ్దములో బ్రిటిషువారు ప్రపంచమును పరిపాలించినట్లు 20 వ శతాబ్దములో అమెరికా ప్రపంచమును పరిపాలింపవలెను ఆశయముతో భారతదేశము సోవియటులో కలియకుండుటకుగాను బ్రిటను అమెరికాలు సమష్టిగా యోచించి ఒకసూచన గావింపవలెనని ఈమె చెప్పినది. ఈమెలో బ్రిటిషు సామ్రాజ్యవాదులను ఉద్దేశించి గావింపబడినది. సోవియటులవల్ల భయమేర్పడి యున్నదని చెప్పి ఆమె బ్రిటిషు ప్రజలలో కలహములు కలిగించుచున్నది. 'భారతదేశమునందలివైతరగతులవారికి యేమో సౌకర్యములిచ్చి ఆంగ్లేయులు మనము ఉభయులును భారతదేశ సౌభాగ్యమును కొల్లగొట్టుటకు ఆదేశములోనికి ప్రవేశింతము' అని ఈమాటల అర్థము.

బ్రిటిష్ ఏజంట్లే కారణం

(1-వ పేజీ తరువాయి)

ఇందువలనే అంతకు ఏమాత్రం భిన్నంగాఉన్నా ఆ రాజ్యాలు సమ్మతించవనీ తెలుస్తున్నది.

ఫ్రాన్స్ ఇలాంటి ముగింపును అంగీకరించి తన సేనలను ఉపసంహరించుకొని సిరియా రాజ్యాంగ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోకుండా ఉండిపోయినా సమీపప్రాన్యా పరిస్థితులు కురుటబడే అవకాశం కన్పించదు. అరబ్ రాజ్యాలు సిరియా లెబనాన్‌లలో తమకు కలిగిన విజయాన్ని పురస్కరించుకొని పర్షియా, పాలస్తీనాలలోనూ ఇదేవిధంగా ప్రారంభించవచ్చును. సిరియా లెబనాన్‌లకూ ఫ్రాన్స్‌కూ ఎలాంటి సంబంధం ఉందో పర్షియా పాలస్తీనాకూ బ్రిటన్‌కూ అలాంటి సంబంధమే ఉంది.

ప్రస్తుతం ఫ్రాన్స్-సిరియాలకు సంబంధించిందే అయినా యీ వస్తు ఆరబ్ ప్రపంచ మనుష్యా గుర్తించి పరిష్కరించవలసివుంటుంది. అని రాయిటర్ రాజకీయవిలేఖరి వ్రాస్తున్నాడు.

సిరియాకోరికలు

ఇతరమిత్రరాజ్యాలకు సిరియాలో ఏ హక్కులున్నవో, అంతకు మించి ఫ్రాన్సు ప్రత్యేకంగా ఎట్టి హక్కులూ ఇవ్వడానికి వీలులేదని వ్యాధిగ్రస్తుడై చికిత్సాలయంలో ఉన్న సిరియా అధ్యక్షుడు హట్లీ ఒక తటస్థరాజ్యరాయబారితో చెప్పినట్లు అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ వార్త. ఫ్రెంచినేనానుల కిందఉన్న 18000 సైనికులను సిరియా ప్రభుత్వమునకు అప్పజెప్పి ఫ్రెంచిసైనిక కార్యాలయం రద్దుచేయబడాలి. ఫ్రెంచి సేనలు బరకాములోనే ఉండిపోవాలి. సింగలీస్ సైనికులను వెంటనే సిరియా నుంచి పంపివేయాలి. సిరియన్ ప్రజల నుంచి వసూలైన పన్ను డబ్బుతో ఏర్పడిన తెలిఫోనులు రైల్వేలు వగైరా అన్నీ సిరియా ప్రభుత్వ పరంకావాలి. ఫ్రెంచి రాయబార కార్యాలయాన్ని మూసివేసి, ఇతర రాజ్యాలవారి లెగేషన్ల మాదిరి కార్యాలయాలనే ఫ్రాన్స్ కూడా ఏర్పాటు చేసుకోవాలి. ఇవి సిరియా కోరికలు.

బ్రిటిష్‌వర్గాల వైఖరి

జనరల్ డిగాల్ ప్రసంగం బ్రిటిష్ వర్గాలలో తీవ్ర అసంతృప్తికి కారణమైంది. బ్రిటిష్ ప్రతి విమర్శకూడా చాలా ఘాటుగా ఉండవచ్చు.

ప్రత్యేకం సిరియా సమస్యనేగాక మొత్తం ఆరబ్ దేశాల సమస్యను అంతర్జాతీయ కమిటీ పరిష్కారానికి పంపవలసిందిగా ఫ్రాన్స్ కోరుతూఉంది. ఇందుకు బ్రిటన్ అంగీకరించదు. సిరియాసమస్య ఇతర ఆరబ్ రాజ్యాలకు వ్యాపించి క్లిష్టం కాకపూర్వమే పరిష్కరించాలని బ్రిటన్ తలంపు.

రష్యా ప్రభుత్వవైఖరి సందిగ్ధంగా ఉన్నట్లు కనిపిస్తుంది. బ్రిటిష్‌పత్రికలలో ఒకపత్రిక రష్యాక్రిటన్‌ను బలపరుస్తుందని ప్రచురిస్తే మరొకపత్రిక రష్యాఫ్రాన్స్‌ను బలపరుస్తూ వున్నది అని ప్రచురించింది. ప్రభుత్వ స్పష్టీకరణవల్లగాని ఇది ఏమీ తేలదు.

చర్చిలు ఎన్నికకు పోటీలేదు

లండను, జూను 2: చర్చిలు ప్రధాని పుష్పగుచ్ఛ నియోజకవర్గమునకు కొత్త ఎన్నికలలో అభ్యర్థిగా ఉంటాడు. కాని, యీయనకు పోటీగా ఎదిరిపార్టీలవారున్నారు. అభ్యర్థులను ఏర్పాటు చేయవలంచుకోలేదు. నామినేషను కాగితాలు దాఖలుచేయడానికి ఆఖరుతేది జూను 25. అప్పటికి ఎవ్వరూ పోటీ చేయనియెడల ఆ తేదినాటికి చర్చిలు పార్లమెంటు సభ్యుడుగా ఎన్నుకోబడినట్లే కాని ఆఖరు క్షణంలో ఏ పార్టీకి చెందనివాడు ఏ స్వతంత్రప్రకటను బాహాటంగా అభ్యర్థిగా నిలువబడవచ్చునేమో కాని, చర్చిలుతో పోటీచేస్తే కనీసం వోట్లు కూడా రాకపోవచ్చును. మొత్తము 150 పౌండులు కూడా గోల్పోవలసివచ్చును. అందుచేత ఎవరూ పోటీచేయరు.

(ప్రి అధికారిగారిట్లు చెప్పిరి: భారతదేశమునకు కమ్యూనిజము మంచిదికాదు, సోవియటుతో భారతదేశ సంబంధము పెట్టినిగా ప్రయోజనము లేదు అను విషయములను ఒక అమెరికను సామ్రాజ్యవాది తెలుపకలేనని భారతదేశము కోరుటలేదు. సోవియటు యూనియను భారతదేశమును ప్రలోభపెట్టుచున్నదను సూచన యెక్కువగా బ్రిటిషు సామ్రాజ్యవాదుల నుద్దేశించి చెప్పబడినమాట గాని భారతీయులనుద్దేశించి చెప్పబడలేదు. లూస్ సతి జేహాద్ నియు, ప్రత్యేక పథకము అభిమానించుచు పనియు, కమ్యూనిస్టు సోవియటు విధానమునకు ప్రబల శత్రువనియు ప్రసిద్ధిగాంచినది. ఇట్టి ఈమెమాటలకు భారతజాతీయవాదులు యేమాత్రము బెదరరు. 'ఇది అమెరికను మహాయుగము' అని నినాదము చేయువారిలో ఈమె అగ్రగణ్యురాలు. 19వ శతాబ్దములో బ్రిటను ప్రపంచాధిపత్యము నెరపినట్లు 20 వ శతాబ్దములో అమెరికా ప్రపంచాధిపత్యమునెరపవలెననిదీనిఅర్థము.

స్వయం సమృద్ధమగు గ్రామవ్యవస్థ

ద్రవ్యాపహరణము ఆపుటకు మార్గము

గాంధిమహాత్ముని అభిప్రాయము

పంచగనీ, జూన్ 2: 'ప్రతి గ్రామము తన ఉపయోగమునకు కావలసిన వస్తువుల నన్నిటిని తయారుచేసికొన్న యెడల యితరులు మన సంపదను కొల్లగొట్టుట జానంతట అదియే ఆగిపోవును. బహిః ప్రపంచమునకు పీడకలిగింపకుండ భారతదేశము సౌభాగ్యముతో తులదూగుచుండును' అని నేను గోవిందరావు సాక్షిరియా వాణిజ్యకళాశాల ప్రధానాచార్యుడు ఎస్. ఎస్. అగర్వాలా గారి ప్రశ్నకు సమాధానమొసంగుచు గాంధిమహాత్ముడు తెల్పెను. భారతదేశ ద్రవ్యాపహరణమును నివారించుటకు మార్గమేమి అని ఆచార్యుడు ప్రశ్నించెను.

ప్రశ్న: భారతమార్కెటును విదేశవస్తువులు గావించి భారతదేశ ద్రవ్యము క్రమపద్ధతిలో హరించుమార్గము సరిపట్టుట ప్రస్తుతసమయమున మన మెదుర్కొనవలసిన సమస్యలలో అతి ముఖ్యమైనది. భారత పారిశ్రామికాభివృద్ధికియిది అత్యంత హానికరముగా పరిణమింపకపోదు. మన వర్తకులను పారిశ్రామికులను విదేశీయఉత్పత్తిదార్ల ఏజంట్లను మంచుట సంతాపకరమునకన్న విదేశవస్తువుల విషయమై ప్రజలలో ప్రబోధము కలిగించు టత్యవసరమని మీరు తలపరా? నిర్మాణ కార్యక్రమ ప్రచారకులు ఈవిషయమును వెంటనే చేపట్టవలెనని నేనుతలచుచున్నాను. దేశమంతట స్వదేశవస్తువుల విషయమై ప్రచారం సాగించుట పరిపాలనమును ప్రతిఘటించు బలీయమగు ఆర్థిక ఆంక్షగాగూడ వుండగలదు. మీ అభిప్రాయమేమి?

మహాత్ముని సమాధానము: ఎంతప్రచారము చేసినను ఈ యిబ్బంది తొలగదు. మన పారిశ్రామికులు భ్రమపడుచున్నారని నిరూపించుట మన ప్రథమ కర్తవ్యము. మన పారిశ్రామికులు బుద్ధిపూర్వకముగా దేశమునకు ద్రోహము చేయుటలేదని మనము అంగీకరింపవలెను. తమ పథకమువల్ల జనసామాన్యము సౌభాగ్యవంతులగుదురని వారు నిజముగా నమ్ముచున్నారు. వారు పొరబడుచున్నారు. కాని వారు తప్పు మార్గములో పడిరని నిరూపించు టెట్లు? ఓర్పుతో క్షుణ్ణపరచలెను. సారాంశములను ప్రచురింపవలెను. గ్రామములలో పని చేయవలెను. ఈ పనివల్ల జనసామాన్యము సౌభాగ్యవంతులగుచున్నారని నిరూపింపవలెను. ఇది తప్ప అన్యమార్గము లేదు. తీవ్రముగా ఆలోచించుటయు, బాగుగా పఠించుటయు, ఇంతకంటె గూడ యెక్కువగా జనసామాన్యములో పని చేయుటయు ఇందుల కవసరమైయున్నవి. ప్రజలు తమ ఉపయోగమునకు గాను వస్తువులను ఉత్పత్తి చేసికొనవలసియున్నది. ప్రతి గ్రామము తన ఉపయోగమునకై కావలసిన వస్తువుల నన్నిటిని ఉత్పత్తి చేసికొను స్థితిని మీరు ఊహించుకొనుడు. ఇట్లు చేసిన యెడల గ్రామములలో మిసలుగా వున్న వస్తువులు గ్రామములకు తరలును. ఇందువల్ల మన దేశ ద్రవ్యాపహరణము దానంతట అదియే ఆగిపోవును. బహిః ప్రపంచమును పీడించకుండా దేశము సౌభాగ్యవంతమగును.'

(అ. ప్రె.)

అ. భా. విజ్ఞాన మహాసభ, బెజవాడ

బెజవాడలో కృష్ణా పుష్కరములలో అఖిలభారత విజ్ఞాన మహాసభ జరుపుటకు నిశ్చయింపబడినది. ఇందుకు ఆహ్వానసంఘ సమావేశం అయ్యంకి వెంకటరమణయ్య గారి అధ్యక్షతను థియసాఫికల్ లాడ్జిధ్యానంలో మే నెల 29 వ తేదీ సాయంకాలం జరిగెను.

ఒక కార్యనిర్వాహకవర్గము ఎన్నుకోబడెను. వానికి యం. వెంకటరంగయ్య గారు అధ్యక్షులుగాను, తాండవకృష్ణ గారు కార్యదర్శిగాను అయ్యంకి వెంకటరమణయ్య గారు పి. వి. సుబ్బారావుగారు సభ్యులుగాను తాత్కాలికంగా ఎన్నుకోబడిరి.

ఆహ్వాన సంఘమొకటి ఏర్పాటు కావలదు. దాని అధ్యక్షుని పేరు ఈ తరువాత ప్రకటింపబడును. డిప్యూటీ కలెక్టర్లు గా యం. వెంకటరంగయ్య గారు, రావు సాహెబ్ ఆర్. రాజారావుగారు, పుయ్యూరు కుమారరాజాగారు, యితర సభ్యులు ఎన్నుకోబడిరి.

ఆయా శాఖలకు యీ క్రింది వారు కార్యదర్శులుగా ఎన్నుకోబడిరి. సంగీతం, నాటకం- నృత్యం, చిత్రలేఖనం, శిల్పం, సాహిత్యం, గ్రంథాలయములు, వగైరా శాఖలకు వేర్వేరు కార్యదర్శులు నియోగింపబడిరి. పోలవరపు రామచంద్రరావు బి. యే. బి. యల్. (బెజవాడ) వి. రామచంద్ర రావుగారు బి. ఏ. బి. యల్. (గుంటూరు) సంగీతశాఖకున్నూ తాండవ కృష్ణగారు, శ్రీరామమూర్తిగారు నృత్యం, గ్రంథాగారశాఖలకున్నూ నియోగింపబడిరి. ప్రచురణశాఖా వ్యవహారగా 'సుఖి' పత్రికాధిపతులు పి. రంగారావుగారు నియోగింపబడిరి. ఆహ్వాన సంఘంలో సభ్యత్వమునకు తరగతివారీ రుసుములు:—

రాజ పోషకులు	రూ 5,000
ప్రధాన పోషకులు	3,000
ప్రత్యేక పోషకులు	2,000
పోషకులు	1,000
ప్రత్యేక దాతలు	500
దాతలు	300
ఉపకారులు	100
సభ్యులు	50

ఈ అ. భా. విజ్ఞాన మహాసభకు అధ్యక్షత వహించుటకై డా॥ సి. పి. రామస్వామి అయ్యరుగారిని కోరదలని తెలియుచున్నది. ఆయా శాఖలకు వేర్వేరు సభ్యత్వములు ఉంటారు, అని ప్రధాన కార్యదర్శియగు తాండవకృష్ణగారు బెజవాడనుంచి వ్రాయుచున్నారు.

అమెరికా రష్యా సంబంధాలు

విరుద్ధభావం లేదని జోసఫ్ గ్రూ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 2: అమెరికాకును రష్యాకును ఉభయదేశాలకు ప్రసంచంలో ఎక్కడా కూడా పొసగని స్థితిగతులేమీ లేవని అమెరికా తాత్కాలిక కార్యదర్శి జోసఫ్ గ్రూ అభిప్రాయం తెలిపినట్లు యీదినం యిక్కడ తెలుపబడెను. అమెరికా రష్యాదేశాలమధ్య వ్యవహారములు వికటించకుండా చూచుటకు ఉద్యమం ప్రారంభించియున్న కొందరు అమెరికన్ కాంగ్రెసువారుల సభలో గ్రూ గారు యీ ప్రకటన గావించారు. జర్మనీ ఆస్ట్రియాలలో మిత్రదేశాల సమష్టి పరిపాలన యింకా స్థాపించ లేదనే విషయము గ్రూగారు యీ సందర్భంలో ఒప్పుకొన్నారు. బర్లిన్‌లోగాని రష్యన్ సేనలు ఆక్రమించిన భాగాలలో గాని ఎక్కడనూ అమెరికన్ ప్రతినిధి లేడనే సంగతి కూడా ఒప్పుకొన్నారు. (పాయిటరు.)

జపానువారి కొత్తరకం రాకెట్ బాంబులు

సాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 2: అమెరికన్ యుద్ధశాకల శాఖను, విమానవ్యోమకశత్రువుల తాకిడినీ ప్రతిఘటించడానికి జపానువారు హ్యూమన్ రాకెట్ బాంబులు ప్రయోగిస్తున్నట్లు టోకియో రేడియో ప్రకటిస్తున్నది.

పార్లమెంటు ఎన్నికలు వాయిదా వేస్తారా?

లండను, జూన్ 2: పార్లమెంటు ఎన్నికలు చాలా అవ్యవధిగా తొందరతొందరగా జరుపబడు చుండుటవల్ల కార్మిక పక్షమువారికి అసంతృప్తిగా ఉన్నది. ఎన్నికలను వాయిదా వేయించుటకు ఆఖరి ప్రయత్నాలు కొన్ని చేయవలంచినట్లుగా తోచుచున్నది.

12 సప్లయి దినాలు రద్దు చేయాలని గవర్నమెంటువారు ఒక ప్రతిపాదన చేశారు. దానిని సోషలిస్టులు ప్రతిఘటించవలంచుకున్నారు. ఈ సందర్భంలో కొందరు మంత్రులు చర్యలసమీక్షించడానికి అవకాశం ఉండి, కొత్తగా 15 సప్లయి దినాలను గ్రాంటు చేసేయెడల, ఎన్నికలను వాయిదా వేయవలసివస్తుంది. ఏమైనా సరే జూలైనెలలోనే ఎన్నికలు జరగాలని కన్సర్వేటివ్ పార్టీవారు పట్టుదల వహించియున్నారు. కడకు యీతీర్మాన విషయమై పార్లమెంటులో తీవ్రముగా చర్చ జరుగవచ్చును.

"న్యూస్ క్రానికలు"

భారతరాజకీయ నాయకులకు ప్రతిష్టంభనా పరిష్కారం విషయంలో కొత్త సూచనలు చేయడానికి వేవెల్ ఇండియాకు విమానంలో ప్రయాణమై వెళ్లుచున్నాడని "న్యూస్ క్రానికల్" పత్రిక వ్యాఖ్యానిస్తున్నది. పరిపాలనా నిర్వహణంలో విధిరాజకీయ పక్షాల సహకారాన్ని వేవెల్ అర్థిస్తాడని ఈ పత్రిక సూచన.

మైత్కిలామీద జపానువారి ఎరురువారి వ్యర్థమైనది. జనవట్టం ఆయుధసమ్మేళనాలు కలిగింది. బర్మాలోని మాండలేకు 81 మైళ్లు దక్షిణంగా మైత్కిలాఉంది.

In Sharp Focus!

కొహినూర్ "బన్సీ" పాపులైన్సు షర్టులు తొడుక్కొని "182" సటిన్-డక్‌తో కుట్టిన లాగులను ధరించి "హార్బింగర్" కేంద్రికులలో తయారైన ప్రాకులు, బ్లౌసులు వేసుకొని .. గడప దాటితే పదిమంది మిమ్ము అబ్బురంగా చూచి పొగడుతారు. అవి సావాలోను, అనేక రకాల రంగులలోను దొరకుతవి.

Kohinoor

KOHINOOR MILLS COMPANY LTD.

Enquiries to:—
V. S. APTE & SONS Mulji Jetha Market BOMBAY 2

భయమెందుకు
మందులేనేలేదన్న మహాసంఘములను, సవా మేహ/ నెగ, సవావ్యాధులను:—
"లెప్పర్ క్యూర్"
రూపుమాపి సంపూర్ణారోగ్యం సమకూర్చుతోంది!!
లక్ష్మీ & కో (రిజిస్టర్డ) H.O. వాత్తేగు R.S.
బ్రాంచి:2/135, బ్రాడ్వే, పో బా. నెం.187, మద్రాసు



రిజువైన్ ఔషధక్రమముచే
యౌవనపు
ఆనంద దినములు
తిరిగి పొందండి.

యౌవనం తిరిగి పొందేది ఎట్లు?

ఆశ్చర్య మేమంటే యౌవనం వారంరోజులలో తిరిగి సమకూరుతుంది కాని ఈ వారంరోజులూ నిమ్మర్ధగా ఆత్మనిగ్రహం అవలంబించాలి. కాబట్టి ఇలా నిగ్రహించగలవారు ఈ ఔషధం ఉపయోగించాలి. మొదటిరోజునే ఒక అద్భుతమైన మార్పు కనబడుతుంది. నెయ్యివలెందంతా దీని వారంరోజులు నిగ్రహించటం. ఆ పైన సంవత్సరాలతరబడి మీకు తిరిగి జవసత్వాలు లోపించవు. రెండు మందులున్నవి - ఒకటి లోపలకు పుచ్చుకొనేది, రెండవది పైపూతకు. ఈ ఔషధ క్రమమంతా కలసి రిజువైన్ అని ప్రసిద్ధిపొందింది. లోపలి మందు మొదటి మోతాదే సర్వసంపూర్ణమైన మార్పు ఆరంభమైనట్లు మహత్తరంగా పనిచేస్తుంది పైపూత మందుకూడా మొదటిరోజునుంచే అద్భుతశక్తి చూపిస్తుంది. మనిషికి వేర్వేరుగా కాదు. ఏమంటే ఒక సముద్రమంత శక్తి, ఉత్సాహం, విద్యుత్ప్రవాహంగా పొంగిస్తుంది. ఈ ఔషధములను ఆరోగ్యవంతుడుపయోగించినా అతడు పూర్తియౌవనం అనుభవిస్తాడు.

వెల: పూర్తి క్రమం రూ. 5/- బాటిలి అ. 10/-లు అదనము.

7 రోజులు పూర్తిగా ఆత్మనిగ్రహం అవలంబిస్తామని వాగ్దానం చేసేవారికే ఈ మందులు పంపబడుతవి.

Address to - AKSIRI DAWAKHANA,
Kalan Mahal (A. P. M.) P. B. 41, DELHI.

అజీర్ణము పొత్తికడుపులో బాధ కలిగించుచున్నదా?

మీరు పరుగెత్తునట్లు చేయుశక్తికి తోడ్పడుటకు విస్మృతమయిన మీ "28" కి తోడ్పడుడు.

మీ జీర్ణంలో నగం పొత్తికడుపులోనే కలుగును; అనగా 28 అడుగులు ప్రేగులలో కలుగును. అందువల్ల అజీర్ణబాధ కలిగినప్పుడు, కడుపులోను, పొత్తికడుపులోను సక్రమచికిత్సకై పాటుబడుడు. మీకు కావలసినది కార్టర్స్ లిటిల్ లివర్ మాత్రలు. అవి విస్మృతమైన 28 అడుగుల ప్రేగులకు తోడ్పాటు నొసంగును.

భోజనమునకు ముందు, తరువాత, ఒక కార్టర్సు లిటిల్ లివర్ మాత్ర తీసికొనండి. వాటిని డైరెక్షన్సు ప్రకారం తీసికొనండి. అది మీ కడుపులోను, ప్రేగులలోను, 3 ప్రధానమైన జఠరరసములు సక్రమముగా ప్రవహించుటకు తోడ్పడును. అవి మీరు తినిన ఆహారము ప్రకృతి సిద్ధముగా జీర్ణమగునట్లు చేయును. అపాదశిరోపర్యంతము మీకు కలుగు హాయి దశము మిమ్ములను చూచి చాలమంది అనుభవించెదరు. అయితే మీరు అసలు కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు మీ కెమిస్టునుండి నమ్మకముగా తెచ్చుకొనుడు. IT. TL.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్టుబీచిరోడ్, మదరాసు.

లోకల్ ఆఫీసులు:
యెస్ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, పరకువాకం
బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు నట్ఆఫీసులు కలవు
జారీచేసి, చందా వేయబడిన

మూలధనము	రు	60,00,000
చెల్లించినమూలధనము	..	33,61,250
రిజర్వుఫండు	..	33,62,500
డిపాజిట్లు	..	11,50,00,000పైగా

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును

వివరములకు బ్యాంకు యే ఆఫీసుకైనవ్రాసి తెలుసుకొనవచ్చును

ఎన్. గోపాల అయ్యర్,
కార్యదర్శి

I.B N. 101

-సంజీవి రసాయన మాత్రలు-

అన్ని రోగములకు అనుపానభేదముతో ఉపయోగము. ఎప్పటికేమో, ఇంటనుండుట మంచిది. ఇబ్బాపత్యము. వివరములకు రిప్లయికార్డు పంపుడు 20 రోజులకు (40 మాత్రలు) ఖర్చులతో సహా రు 3/9/- మనియార్డరు పంపవలెను. సంజీవిఫార్మసీ H.O. బెజవాడ, గవర్నరుపేట.



కెనికోస్ పార్టులిపర్ ఆయిల్

ఇది గండమాలవ్యాధి, రికెట్సు, లింఫటిజం, అంతఃక్షయ, పాండువు, బలహీనత మొదలైనవాటికి అమోఘముగా పనిచే, శరీరములోని అవయవములన్నిటికి మంచి పటుత్వము చేకూర్చును. ప్రతిగ్రాములోను 18,000 యూనిట్లు 'ఏ' విటమిను, 1420 యూనిట్లు 'డి' విటమినులు చేరివున్నవి.

డిస్ట్రిబ్యూటింగ్ యేజంట్లు:

(1) పాల్ అండ్ పార్టనర్సు, కాకినాడ (పత్తర పర్కాలకు)

(2) పాపులర్ స్వదేశి స్టోర్సు, మద్రాసు. (కర్నాటకమునకు)

(3) భగవాన్‌దాస్ అండ్ కో, సికింద్రాబాద్ (సి. ఎ. అండ్ పక్కాకు)

KENICO PRODUCTS
8, SIND MARKET, MAHATMA GANDHI Rd
KARACHI

వీరేశలింగవర్ధంతి ఉత్సవం

ఆంధ్రదేశమంతటా సభలు

బెజవాడ, మే 28 శ్రీ వలివండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో, స్థానిక అభ్యుదయ రచయితల సంఘ యాజమాన్యాన వీరేశలింగవర్ధంతి నిన్నసాయంత్రం శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగినది.

గిడుగు సీతాపతిగారు పంతులుగారితో గల పరిచయాన్ని స్మరిస్తూ ఇలా ఉపన్యసించారు. "ఆరోజుల్లో, ఏ కొంచెమో చదువుకున్న ప్రతిగృహంలోను, వీరేశలింగంగారి పుస్తకాలు చదువని స్త్రీలే వుండి యుండరనటం అతిశయోక్తి కాదు. పంతులుగారంటే ఒక చిన్నవిజ్ఞాన సర్వస్వం. ఆయన శైలిలో ఎట్టి వొడుదుడుకులున్నూ ఉండవు. ఆయన పండితులకూ పామరులకున్నూ తెలిసే సులభశైలిలో వ్రాశారు.

"మతం పేరిట దురాచారాలు విచ్చలవిడిగా సంఘంలో ప్రవేశించి సంఘపతనానికి ఎలా కారణభూతం అవుతున్నదీ గమనించి, వీరేశలింగంగారు చమత్కారంతో సంఘసంస్కరణదృష్టితో సాహిత్యసృష్టికి పూనుకున్నారు. పంతులుగారు సాధారణమైన ఒక కాలేజీ తెలుగు పండితుడు మాత్రమే. కాని నిర్భయంగా సంఘ దురాచారాలను అరికట్టేందుకని కంకణం కట్టుకుని వారు కృతకృత్యులు కాగలిగినారు.

"పంతులుగారు గోదావరి ఒడ్డుకు వెళ్లి అమ్మలక్కల సంభాషణలు విని, ఆ వాడుక భాషనే తన ప్రహసనాలలో చాలా నేర్పుతో ప్రయోగించేవారు. అందు చేతనే వారిప్రహసనాలలో సహజత్వం ఎక్కువగా స్ఫురిస్తుంది.

"పరిస్థితులు ప్రతికూలంగా వున్నప్పటికీ ఆయన జంకి వెనక్కు తగ్గలేదు.

"ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆయన లొంగిపోలేదు. బాల్యవివాహాలు తప్పని నమ్మేరు, విధవావివాహాలు న్యాయసమ్మతమని నమ్మేరు. కేవలం ఆర్షమైన బ్రహ్మమతం ఆయనకు నచ్చింది. వారు దాన్ని స్వీకరించారు.

"పంతులుగారి వాఙ్మయసేవ అపారం. వారు మొదట పాండిత్య ప్రదర్శనాలు చేయకపోలేదు. కథాంధ్ర నిరోష్ఠ్య నిర్వచనమైనగ్రంథం వ్రాశారు. కాని ఆపైన ప్రజానీకానికి ఉపకరించే సులభశైలిలో రచనలు చేయసాగేరు.

"పంతులుగారు వార్ధక్యంలో కూడా పట్టుదలతో వ్రాస్తూవుండడం చూచి ఆశ్చర్యచకితులుగాని యువకులు లేరంటే అతిశయోక్తికాదు. ఆంధ్రదేశం త్వరలో వీరేశలింగంగారి జన్మదిన శతాబ్ద్యుత్సవాలను దిగ్విజయంగా జరుపగలదని ఆశిస్తున్నాను."

అటుపిమ్మట విజయవాడ భారత మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి సుశీలాదేవి ఇందుమతీదేవిగారు ఉపన్యసించారు. వీరేశలింగం పంతులుగారు ఆంధ్ర మహిళా మణులకుచేసిన ఉపకారం నిరుపమానమైనది. పూర్వం శ్రీ కృష్ణదేవరాయ సంఘ సంస్కర్త యని నా అభిప్రాయం; అట్లాగే యీనాడు పంతులుగారుకూడా పతనమైపోతూన్న సంఘాన్ని ఉద్ధరించేందుకు సంస్కరణోద్యమం ప్రారంభించారు. "అదలించి యెరుగని, బెదరించి యెరుగని" మహాత్ముడు స్వార్థత్యాగియై దేశం కోసం తన సర్వస్వం ధారపోస్తూ వున్నట్లు ఆనాడు మన ఆంధ్రనారీలోకోద్ధరణార్థం వీరేశలింగం పంతులుగారు పాటుబడ్డారు. వారు సంఘంలో వున్న కష్టాలను కడిగివేయడానికి జీవితసర్వస్వాన్ని సమర్పించిన ధన్యజీవులు."

పిదప శ్రీ సి. వి. కృష్ణారావుగారు పంతులుగారి సాహిత్యసేవను ఉద్ధరించారు.

తదుపరి సభాధ్యక్షులు శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారు, పంతులువారు చిరస్మరణీయులనీ కడచిన యాభై సంవత్సరాల సారస్వత చరిత్రకు సూత్రధారులనీ అన్నారు. "ఆంగ్ల వ్యామోహంలోనుంచి తప్పించి, ఆంధ్రుల దృష్టిని స్వభాషపై పునకు మరల్చిన మహానుభావుడు.

"సత్యరాజ పూర్వదేశయాత్రలు', 'రాజశేఖర చరిత్ర' అనే గ్రంథరాజాలు మేలిమియై, మెలితిరిగినవై వుంటాయి. పై కావ్యాలలో పంతులుగారు ఆరవై సంవత్సరాలనాటి సంఘ పరిస్థితులను ఎంతో చక్కగా ప్రతిబింబింపజేశారు. సాహిత్యక్షేత్రంలో పంతులుగారు త్రొక్కినటువంటి త్రోవలేదనే నా అభిప్రాయం. వారి కవులచరిత్ర చదివగా నాకు సాహిత్యాభిరుచి కలిగింది. ఆయన అన్నింటికంటే ముఖ్యంగా వ్యక్తిస్వాతంత్ర్యాన్ని నిలబెట్టడానికి పోరాడిన మహాయోధుడు. ఆ మూర్తిని ఆంధ్రులమైన మనం ఎన్నటికీ మరువలేము."

సభాంతమున శ్రీ చదలవాడ పిచ్చయ్యగారు అధ్యక్షులకున్నూ, శ్రీ వలివండ్ల హనుమంతరాయ గ్రంథాలయ కమిటీవారికిన్ని కృతజ్ఞతాభివందనాలు తెలిపినారు.

ఏమవరం, మే 30: జోన్నుల అచ్యుతరామయ్యగారి అధ్యక్షతను వీరేశలింగ వర్ధంతి సభ జరిగింది. రాయసం వెంకట్రామయ్య, పెద్దాడ రామచంద్రరావు, ఎం. వి. కృష్ణరావు మొదలయినవారు ఉపన్యసించారు.

పంచగనిలో గాంధిజీ

మాసంరోజులు ఉండాలని సంకల్పం

(మా ప్రత్యేక విలేఖరి)

పంచగని, జూన్ 1: నిన్నరాత్రి పంచగనిని విచ్చేసిన మహాత్ముడు సువిశాలమైన ఎస్టేటులో ఆరోగ్యభవన ఆవరణలో చేటి సాయంకాలము తన ప్రథమ ప్రార్థనలు జరిపెను. మహాత్ముడు వచ్చినవార్తపర్వతములపైవిలసిల్లుచున్న ఈచిన్నపట్టణంలో శీఘ్రగతిని వ్యాపించెను. మహాత్ముని దర్శనము గావించుటకును, ప్రార్థనలలో పాల్గొనుటకును, అధిక సంఖ్యాకులుగా ప్రజలు వచ్చిరి. ఈ మహాజనసమూహాన్ని పరిశీలించి, జాతీయపోరాటము సాగించుటకుగాను ఆరోగ్యమును, బలమును అభివృద్ధిచేసికొనుటకై తానిచ్చటకి వచ్చినని మహాత్ముడుచెప్పెను. స్వకీయ సమస్యలతో తన్ను వేధింపవలదని మహాత్ముడు వారినిపేడెను. 'భగవంతునిసంకల్పమేమో తెలియకుగాని, ఒకమాసము రోజులు యిచ్చుటవుండ వీలగునని ఆశించుచున్నాను' అని మహాత్ముడనెను. రాజకీయ పరివర్తనలవల్ల యితర ప్రదేశములకు వెళ్లవలసి వచ్చు అవకాశమును మనసునం దిడుకొని మహాత్ముడిట్లు చెప్పియుండునని రాజకీయ పరిశీలకులు తలచుచున్నట్లున్నది.

భారత సమస్య విషయమై మెహతాబ్ అభిప్రాయం

ఇప్పుడిచ్చటనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు హరికృష్ణ మెహతాబ్‌గారు గాంధిమహాత్మునితో చర్చించుచున్నారు. భారత ప్రతిష్టంభనా పరిష్కారము విషయమై బ్రిటిషు ప్రభుత్వమువారు గావింపగల యేసూచనలనైనను అంగీకరించునని కాంగ్రెసువారు ముందుగా ప్రకటింపవలెనని కొంతమంది దక్షిణదేశనాయకులు పలికినప్పుడు అభిప్రాయముతో శ్రీ మెహతాబ్‌గారు ఏకీభవించుచున్నట్లు కనబడదు. 'ప్రస్తుత పరిస్థితులని ఆమూలాగ్రంగా పరిశీలింపవలసిన ఆవశ్యకత కలదు. కాని నిరాశ, నిస్పృహకులోనైన బ్రిటిషు ప్రభుత్వమువారు అనుగ్రహించి కనికరించియిచ్చు దేనినైనను సరే అంగీకరించు సంసిద్ధతను ముందుగా కాంగ్రెసువారు ప్రకటింపవలసిన కారణమేమియులేదు. ఇట్టి ప్రకటన కాంగ్రెస్ బలమును హెచ్చింపదు. భారతజాతి ప్రతిష్ఠను హెచ్చింపదు. ప్రతి సూచనను దాని గుణాగుణములను బట్టి, మంచి చెడ్డలను బట్టి పరిశీలించవలెను. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు గాంధిమహాత్మునితో ఆలోచించి ఈపని చేయుదురని తలపవచ్చును.' అని శ్రీ హరికృష్ణ మెహతాబ్‌గారు అభిప్రాయ పడుచున్నారు.

వార్తావళి

రాజమండ్రి, మే 31: మునిసిపల్ సంఘసమావేశము మే 29 న శ్రీ ఎం. వెంకట్రావు (చైర్మన్) గారి అధ్యక్షతను జరిగింది. లోగడ 10 సం॥ చైర్మన్ గా పనిచేసిన కీ॥ శే॥ మాదిరెడ్డి వెంకటేశ్వరరావునాయుడుగారి చిత్రపటాన్ని మ్యూజియం హాలులో బహిర్గతం చేయు తీర్మానించారు.

వార్షికోత్సవం

ఏలూరు, మే 30: యు. ఎల్. సి. ఎం. హైస్కూలు వార్షికోత్సవం ఈ 26 న శ్రీ. చంద్రపాల్ గారి అధ్యక్షతను జరిగింది. వారణాసి వెంకటనరసింహశాస్త్రి (రిటైర్డు తెలుగు పండితులు) గారిని సన్మానించారు.

శారదా నికేతనం

గుంటూరు శారదా నికేతనం జూన్ 15 నుంచి మరల మొదలగును. చేరదలచిన వారు దరఖాస్తు చేసుకొని ప్రారంభ దినాన్నే చేరవలెను. విద్యాభ్యాస వివరములు శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ గారికి వ్రాసి తెలుసుకోవచ్చును.

స్వయంసేవకులకు వీడ్కోలు

మద్రాసు విద్యార్థుల తరఫున, ఆంధ్ర విద్యార్థి ఫెడరేషను తరఫున ఉత్తర విశాఖలో సేవార్థం పోయిన స్వచ్ఛంద సేవకులు స్వస్థానాలను తిరిగి పోయేముందు మే 29 న కాపాడాలో చెన్నూరు నారాయణరావుగారు టీ పార్టీ చేశారు. అనంతరం హైస్కూల్ కె. చక్రవర్తిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సి. నారాయణరావు, డా॥ యం. వి. రామారావు, కె. గోవిందరావు మున్నగు వారు వీడ్కోలు చెప్పారు. బాలకృష్ణన్ గారు జవాబు చెబుతూ ఉత్తర విశాఖ ప్రజలు ఇంకా వైద్య సహాయం చేస్తూ ఉండవలెనని కోరారు.

ఉరిశిక్షరద్దు

మద్దవరం గ్రామ రెడ్డి సుబ్బారెడ్డిని చిత్రవధచేసి ఖూనీచేశారని బోయ ఎల్లుగాడు, మరి 4 గురిపైన కర్నూలుజడ్జి విధించిన ఉరిశిక్షను అప్పీలులో మద్రాసు హైకోర్టులో వాడ్సవర్త్, క్లార్క్ న్యాయమూర్తులు విచారించి సాక్ష్యంలేక సహేతుకంగా నేరం రుజువుకాలేదని ఉరిశిక్షను రద్దుచేశారు. మొత్తం పంపం పల్నాటి రామిరెడ్డి, జయరామ అయ్యర్ గార్లు ముద్దాయిలతరఫున వాదించారు.

యువకాంగ్రెసు

బాపట్ల, మే 30: తాలూకా యువజన కాంగ్రెసు యాజమాన్యాన వేదాంతం వాసుదేవరావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభ నంది కృష్ణమూర్తిగారి జాతీయగానంతో ప్రారంభమైనది. సభాధ్యక్షుడు అంతర్జాతీయ సందర్భాలు ముచ్చటించాడు. రాష్ట్ర యువ కాంగ్రెసు అధ్యక్షుడు వి. యల్. సుందరరావుగారు, యువ కాంగ్రెసు లక్ష్యవిధానాలు వివరించారు. బి. వి. సుబ్బరావుగారును ఉపన్యసించారు. సభానంతరం నంది కృష్ణమూర్తిగారు జాతీయ బుర్రకథ చెప్పారు.

మార్కాపురం

ప్రసన్నరాములవారి ప్రతిష్ఠా మహోత్సవాలు జరిగినవి. స్వామివారి ఆలయం కొత్తగా కట్టినారు. (స్వ. వి.)

శ్రీ లక్ష్మీచన్నకేశవస్వామి ఆలయాన్ని తిరుపతి శ్రీరంగక్షేత్రాలవలె నిర్మించాలని పురప్రముఖులు నిశ్చయించారు.

వితంతు శరణాలయం

నర్సాపురం, మే 29: ఇచటి వితంతు శరణాలయ భవననిర్మాణం నిమిత్తము ఈ విరాళాలు లభించినవి:

అ. సత్యనారాయణ మూర్తిగారు, మోతే వెంకట సుబ్బారావుగారు చెరి రెండువేలు, జూపూడి కేశవరావుగారు వెయ్యి, జవ్వాది లక్ష్మయ్య, పసల సూర్యచంద్రరావు, కోటారి వెంకటేశ్వర్లు, సుగ్గంగరాజు, మోతే నరసింహారావు, జొన్నాడ వెంకటరాజు గుప్తగార్లు చెరి 600 లును, యిమిడిచిన వెంకటశివయ్య, బంగారు విశ్వనాథం, యీ అప్పారావుగారలు చెరి 500 లును దానాలు చేశారు.

గుంటూరుజిల్లా టెక్నికలు సలహా సంఘము

చీరాల, మే 30: గుంటూరుజిల్లాకు వచ్చే గడ్డలకోటా సరఫరాకుగాను పి. వి. సుబ్బయ్యపంతులుగారి అధ్యక్షతను నిన్న సభజరిగినది. ముఖ్య ప్రదేశములలోని గుడ్డల కమిటీల అధ్యక్షులతో ఒక సలహా సంఘం ఏర్పాటైనది. యింకులో గుంటూరు ఇండియన్ చేంబర్స్ ఆఫ్ కామర్సు ప్రతినిధిగూడ ఒకసభ్యుడు. జిల్లా టెక్నికలు కంట్రోలు ఆఫీసరు పి. వి. సుబ్బయ్యగారు అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి.

టెక్నికలు కంట్రోలు ఆఫీసరు గారికి ఈ జిల్లా కోటా, దినసరి పంపకంలో సహాయముచేయుటకు ఒక ఉపసంఘమునూడ ఏర్పాటైనది.

19/5

స్వస్తిక్ ఆయిల్ మిల్స్, లి., బొంబాయి. 15.

సేల్సు డిపో: 158 బి, బ్రాడ్వే, జి. టి., మదరాసు.

GOOD SHINING! TEL. STARLO BEST QUALITY!! ESTD. 1923 CHEAPRATES!!!
INDIAN STARLO DIAMONDS
REGD.
SIZE
2, 3, 4, 5 | 100 Rs. 25
2½, 3, 4.5 " " 17
6, 7, 8, 9 & 10 " " 15
11 To 20 " " 14
APPLY To S. J. SUBRAMANIA CHETTY JEWELLER TRICHINOPOLY
ORDER WILL BE SENT ACCORDING TO MARKET FLUCTUATIONS

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram: "Santha" Trichinopoly

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు నెం. 61228 — రిజిస్టర్డు నెం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పౌను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు పక్క సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే పక్క కార్డుమీద మీయొక్క అడ్రసు, ఎదోపక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గతిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడుదొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరితోనైనా స్త్రీ సంబంధమూ, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అద్భుతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయితూ పక్క సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా సూక్ష్మక్రమముగా సఫలమును వ్రాసి కేవలం ఒక్క రూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షచేయవలసినదే తెలుస్తుంది మేము జ్యోతిష విద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పని రుజువుచేస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 2.30)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullunder City.

రాష్ట్రస్వాస్థ్యం

మంచినీటి సౌకర్యం లేకపోవడమే కలరా కారణం

చీరాల, మే 29: గుంటూరు జిల్లా హెల్త్ ఆఫీసరు డా॥ పి. సోమసుందరం గారు రెండురోజుల నుంచి మకాంచేసి చీరాల పేరాల గ్రామములలోని ఆరోగ్య పరిస్థితులను తనిఖీ చేశారు. వారిని మా విలేఖరి నేడు ప్రశ్నింపగా ఇలా తెలిపారు.

జిల్లాలో వ్యాధులబాధ లేదు. కాని ఈ ప్రాంతములో వీరన్నపాలెం, గానపూడి, మరియొక గ్రామంలో కలరా కలదని అందుకు ప్రజలు మురికినీరు త్రాగడమే కారణమని చెప్పినారు. సుధ్రిమైన నీరు ప్రజలకు లభ్యమయినప్పుడే ఈవ్యాధిని అరికట్టవచ్చునని చెప్పినారు. పిన్నపాలెంలో 8 గురికి కలరా తగిలి ఆరుగురు మరణించారు. తిరిగి కొత్తకేసులు లేవు.

గుంటూరుజిల్లా హెల్తు ఆఫీసరు ఇలా విజ్ఞప్తి చేశారు. "రానున్న కృష్ణాపుష్కరాల సమూహ, సరూపేళ సమయములలో కలరా సంభవించవచ్చును. కాలు ఉచితముగా జేయుటకు ప్రతి ఆసుపత్రిలోను, శానిటరీ ఇన్‌స్పెక్టరువద్దను తగిన ఏర్పాటులున్నవి. యాత్రికులందరు ముందుగా టీకాలు వేయించుకోవాలి.

అంటువ్యాధులు

మార్కాపురంలో కలరా మశూచి కేసులు వారంపైగా లేవు.

ప్లేగు

మదనపల్లెలో ఈ ప్లేగు మేనెలలో 16 మందికి సోకి, ఇద్దరు చనిపోయారు. ఫిబ్రవరినుంచీ జూన్ 1 వరకూ 43 గురికి సోకి 16 గురు చనిపోయారు. (స్వ. వి.)

ఉబ్బసం చికిత్స

చీరాల, మే 30: ఆయుర్వేద వైద్యులు సన్నూరి సుబ్బరాయ శాస్త్రంతిరిగారు ఉబ్బసవ్యాధి నివారణకు నూతన చికిత్స కనిపెట్టినారు. బాగుగా వంటనే గుణము యిచ్చినది. వ్యాధి తిరిగి, కనబడదు. అది వీరలందరికీ ఉచితముగా యివ్వబడును.

ముంగానిపల్లి హోదాలో కోనసీమంట్లలో సనాతన వేదాంతిజ్ఞానానంద మహాసభ జి. యం. రెట్టిగారి అధ్యక్షతన మే 25 నుంచి 27 వరకు జరిగినది.

ఉత్తరాలబట్వాడాలో చాలా ఆలస్యం

చీరాల పౌరుల ఇబ్బందులు: అధికారులకు విన్నపం

చీరాల, మే 29: ఆర్. ఎమ్. యస్. డిపార్టుమెంటువారు బెజవాడనుండి వచ్చు మెయిల్ బాస్సు కలకత్తా మెయిలులో తీసుకొనిరాకుండా ఉదయం 7-30 గంటల వాల్తేరు ప్యాసింజరులో తీసుకొని వచ్చు ఏర్పాటు ఇటీవల చేసినారు. వాల్తేరు ప్యాసింజరు సాధారణంగా ఎంతో ఆలస్యంగా వస్తున్నది. ఆ బండికి వచ్చు మెయిలు బాగులోని ఉత్తరాలు సగటా మరునాడు బట్వాడాచేస్తున్నారు. ఈఊరు రెండుమెయిళ్లు, రెండు ఎక్స్‌ప్రెసులు ఆగే ముఖ్యవర్తక కేంద్రస్థానము. అధికారులకు విజ్ఞప్తులు చేసుకోగా జిల్లా పోస్టల్ సూపరింటెండెంటు గూటాల వెంకటసుబ్బారావుగారు ఈరోజు మకాం చేశారు. పత్రికా రచయితల సంఘ కార్యదర్శి నేడు సందర్శించి పై విషయములో ప్రజలకు కలుగుచున్న యిబ్బందులను విశదపరచి ఏరోజు ఉత్తరాలు ఆరోజు బట్వాడా చేయించవలెనని కోరారు. సాకల్యము గాని, యుద్ధపరిస్థితులవల్ల యిట్టి అసౌకర్యము ఏర్పడినదని తెల్పి అందరు కొంతకాలము ఓపిక పట్టవలసినదని సూపరింటెండెంటు చెప్పారు. తాము పై అధికారులకు తెలుపుతామన్నారు.

పాత విద్యార్థుల సభ

చీరాల, మే 29: హైస్కూలు ప్రాంత విద్యార్థి సంఘము వార్షికోత్సవము నిన్న కెప్టెను నారపరాజు శ్రీధరరావుగారి అధ్యక్షతను జరిగినది. ఉదయం కార్యనిర్వాహకసభ సంఘ అధ్యక్షులు గుర్లి లంపున్నయ్యగారి అధ్యక్షతను జరిగినది. నిన్నటి సంవత్సరానికి మద్దు సుబ్బారావుగారు అధ్యక్షులుగను, కె. గోవిందరాజులుగారు కార్యదర్శిగను గుంటూరు కృష్ణమూర్తిగారు కోశాధికారిగను, ఎన్నుకోబడినారు. చీరాలలో మరియొక వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేయమని ప్రభుత్వమువారిని కోరుతూ తీర్మానించారు. విద్యార్థులకు విద్యవసహాయం చేయ తీర్మానించుకున్నారు.

మ్యునిసిపాలిటీ అపసరం

సాయంకాలము తేనీరు అనంతరం బహిరంగ సభ జరిగినది. బంగోలు ఆసుపత్రి మెడికల్ ఆఫీసరు డాక్టరు శింగరాజు సుందరరాజనుగారు ఉపక్రమిస్తూ పాత విద్యార్థుల సమావేశ ఆదర్శములను వివరించారు. కార్యదర్శి మద్దు కోటేశ్వరరావుగారు వార్షిక నివేదిక చదివి వినిపించారు. పనిక హైస్కూలు మ్యునిసిపల్ పరిపాలనలోకన్న జిల్లాబోర్డు పరిపాలనలో పొరులు విశేషము లేచ్చినను మనకబడుచున్నదనియు యింకను ఈ పురిని తిరిగి మ్యునిసిపాలిటీ చేసి స్కూలును మ్యునిసిపల్ పరిపాలనకు అప్పచెప్పవలెనని తిరిగి అభివృద్ధి చెందుచుండనిన్నీ కాంగ్రెసువారిపట్టు హెచ్చినది గనుక పౌరుల ఆరోగ్య సౌకర్యములకును హైస్కూలు అభివృద్ధికిని పంటనే మ్యునిసిపాలిటీ తిరిగి ఏర్పాటు చేయమని ప్రభుత్వంవారిని నివేదికలో కోరినారు. తమపరిపలుపురు యీ విషయాలను బలపరుస్తూ ముచ్చటించారు. హాస్యవేషాలు; చౌదాటాటం ప్రదర్శించిన పిదప వందన సమర్పణతో సభ ముగిసినది.

కాకినాడ

తూర్పుగోదావరిజిల్లా మెడికల్ అసోసియేషన్ కాకినాడలో మే 26 వ తేదీని సమావేశమయింది. లెఫ్టినెంటు మిస్. బి. సింగ్, డా॥ బి. జోగారావుగార్లు కొన్ని ప్రత్యేక వైద్య చికిత్సలనురించి ఉపన్యసించారు. (స్వ. వి.)

సాయిబాబా హైస్కూలు

అనంతపురం, మే 30: కొత్తగా రిక్గ్నిషన్ లభించిన సాయిబాబా సేవాసదన్ హైస్కూలు నిర్వాహక సంఘం మొన్న ఏర్పాటైనది. యం. లక్ష్మీనారాయణరావుగారు అధ్యక్షులుగను, కె. యస్. రాఘవాచార్యులుగారు కోశాధికారిగాను, యస్. ఆదినారాయణరావుగారు కార్యదర్శిగను ఎన్నిక అయినది.

పి. రాఘవేంద్రాచార్యులు, ఎం. ఏ. యల్. టి గారిని హెడ్మాస్టరుగా నియమించారు. జూన్ 7వ స్కూలు మొదలగును.

వెస్టుగోదావరి కలెక్టరు

తణుకు, మే 30: వెస్టుగోదావరి కలెక్టరుగా ఎం. ఎ. రెడ్డి గారు నియమితులయినారు. వీరు ఇంతకు పూర్వం కడపజిల్లా కలెక్టరుగా పనిచేసి, ఇటీవల ఆంధ్రదేశ

రైతాంగ విద్యాలయం

175 మంది విద్యార్థులు తయారైనారు

నిడదవోలు, మే 31 రైతాంగ విద్యాలయం వార్షికోపన్యాసం ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు ఎసెంబ్లీ అధ్యక్షుడు కళ్లూరి చంద్రమౌళిగారు మాట్లాడుతూ కేవల రాజకీయ స్వరాజ్యమే చాలదు; ఆర్థిక స్వాతంత్ర్యమూ కావలెనన్నారు.

ఈ కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్య విద్యాపీఠంలో చదువుకున్న 175 మంది విద్యార్థులు కాంగ్రెస్ ఎసెంబ్లీకి, కిసాన్ విభాగానికి మహిళా కాంగ్రెసులకు అప్పగింతలు చేస్తూ ఈ విన్నవారందరూ గాంధీవిధానమంటేను, కాంగ్రెసు లక్ష్యమైన కిసాన్-మజ్దూర్ ప్రజారాజ్యమంటేను భక్తి శ్రద్ధలు కలవారని విశ్వాసం ప్రధానాధ్యక్షులు యూసఫ్. జి. రంగారావు చెప్పారు. గాంధీజీ మన సుకృతంవల్ల ఇంకా ఖుషతో ఉన్నాడు కనుక వారి ఉపదేశాలను ఏ విధమైన వ్యాఖ్యానించి నక్కర్లేదు. నిరంతరం పెంపొందుతున్న గాంధీ విధానాన్ని ఆచరించటానికి జాతీయ కాంగ్రెసు, దానికి తోబుట్టు వర్గకాంగ్రెసులు కావలె నన్నారు. బాబురావు గారు, ఈడ్పుగంటి వేంకటరత్నమ్మగారు, భారతదేవిగారుకూడా ఉపన్యసించారు.

చంద్రమౌళిగారి ఉపసంహార వాక్యాలతో స్నాతకోత్సవం ముగిస్తుంది.

ఎగువ పెన్నార్ ప్రాజక్టు వెంటనే ప్రారంభించాలి

అనంతపురం రైతుసభాతీర్మానం

అనంతపురం, మే 30: జిల్లారైతు మహాసభ ముక్కామల నాగభూషణంగారి అధ్యక్షతన 26 తేదీన బుక్కపట్నంలో జరిగినది. 75 పల్లెలనుండి రైతాంగము స్త్రీలుసహితంవచ్చి కష్టనిష్ఠురాలు చర్చించుకున్నారు.

రాటాకొండ నరసింహారెడ్డిగారు జండా వర్ణభిన్నమే గాని కాంగ్రెసు వ్యతిరిక్తం కాదన్నారు.

వాడిలాల గోపాలకృష్ణయ్యగారు సభను ఉపక్రమిస్తూ ఐక్యత అవసరమన్నారు.

సభౌన్నత్యకుడు పోటీసంఘాలు కూడదని, ఈ జిల్లాలో పోటీసంఘాలకు వీలు లేకుండా చేయవలెనని ఉపన్యాసక్రమంలో తెలిపారు.

జిల్లా రైతాంగమునకు సంబంధించి చాలా తీర్మానాలు నేల్పారు.

యుద్ధానంతరం చేయదలచిన ఎగువ పెన్నార్ ప్రాజెక్టు పని వెంటనే ప్రారంభించగోరినారు.

కరువుబాధలు పడుతున్న గర్మవరం తాలూకా గ్రామాదులకు శిస్తురిమిషన్ ఇవ్వవలెననీ ధర్మవరం కళ్యాణదుర్గం తాలూకాలలో కరువుపనులు మొదలు పెట్టవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

ఉల్లిగడ్డలు, వేరుశెనగ ధరలను రు. 11 కు, 2-8-0 కు ఏర్పరచవలెనని, ప్రభుత్వం వారు విధించినధరకే పత్తి కొనిపించవలసిందని కోరారు.

మ్యునిసిపల్ చైర్మన్‌వివాద ఆరోపణలు

బందరు, మే 31: మ్యునిసిపల్ చైర్మన్ తన అధికారాన్ని దుర్వినియోగం చేశారనీ; జిల్లా మ్యునిసిపాలిటీల ఆక్టు 40 వ సెక్షన్ ప్రకారం వారిని పదవినుండి తొలగింపవలసిందనీ కోరుతూ తుర్లపాటి వెంకటేశ్వరరావు (కౌన్సిలర్) గారు పంపిన అర్జీని, బెజవాడలో కలెక్టరు మ్యునిసిపాలిటీల డెప్యూటీ ఇనస్పెక్టరు నిన్న విచారణచేసినారు. విచారణకాలమందు హాజరుకావలెనని తెలియపరచినా చైర్మన్ రాలేదనీ, మ్యునిసిపల్ కమీషనర్, మ్యునిసిపల్ ఆఫీసు మేనేజర్లు ఎదుట విచారణ జరిగిందనీ, విచారణకు కావలసిన కొంత రికార్డును డెప్యూటీ ఇనస్పెక్టరు కోరగా ఆఫీసువారు కనబరచటం లేదని చెప్పారనీ తెలుస్తున్నది. డెప్యూటీ ఇనస్పెక్టరు, చైర్మన్‌కు అర్జీ నకలును పంపి, వారంరోజులలోగా సమాధానం తెలుపుకోగోరారు.

కాకినాడ ఆంధ్రసేవాసంఘం,

పేరు విద్యాభివృద్ధి మెదలగు దేశకళ్యాణ కరాసేకర్మకార్యాచరణ చేస్తూ చాలా సేవజేయ గలిగిం దీసంఘం. దాని కొన్ని ఏండ్లుగా దీనివలన సంపూర్ణముగానే తిగ్గింది. తిరిగి రేకెత్తించుటకు తగిన ఏభైమంది పెద్దమనుష్యులు 18 మాసముల క్రితం దరకాస్తులు పెట్టారు. మెంబర్లనోయింగుకు యిరువదకూ మంజూరు కాలేదు. మెంబర్లగ్రామము వ్రాతల లెక్కచేయటం తగ్గించేగు. మెంబర్లే సర్వస్వాధికారులు ఎన్నికలుకూ వాడుకున్నారుట.

పట్టణ వార్తలు

భాగవతర్, కృష్ణన్ల అప్పీలు

సెలవల ఆఖరున నస్తూరి

చెన్నపురి, జూన్ 1: లక్ష్మీకాంతం కేసులో యావజ్జీవ శిక్షపడిన త్యాగరాజ భాగవతర్, కృష్ణన్లు అప్పీలు దాఖలు చేసుకోవటానికి న్యాయవాదులు, న్యాయస్థానాలకు నేడు అనుమతి కోరగా ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ అప్పీలు అడ్మిషనుమాట సెలవల అనంతరం విచారించవలెనని ఉత్తర్వు వేశారు. కక్షిదారులు తొలగించవలెనని కోరగా ఊరికే కూర్చోటంకన్న పనిచెయ్యటమే వంటికి మంచిదని కోర్టువారన్నారు.

జామీను నిరాకరించారు. వి. టి. రంగిస్వామిగారు అప్పెలెంట్ల తరఫు హాజరయ్యారు.

కూరగాయల విత్తుల పంపకం

చెన్నపట్నంలో బీదరైతులకు ఉచితంగా విత్తులూ, ఎరువులూ పంచిపెట్టడానికి ప్రభుత్వంవారు ఒకపథకం పెట్టారు. 8 జిల్లాలో అదనపు ఉద్యోగులను వేశారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాల్లో పట్టణం ఆఫీసుకు వచ్చి 15,000 వచ్చి ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. పట్టణంలో రూ 2,500 విత్తులు అమ్మారు. పట్టణంలోనూ చుట్టుపట్లా రూ 200 లు విలువగల కూరగాయల విత్తులు వేరుశెనగ పిట్టూ ఉచితంగా పంచిపెట్టారు. కూరగాయల ప్రదర్శనాలను 60,000 మంది చూశారు. 4,000 పాకెట్లు ప్రదర్శనాల్లో అమ్మారు.

ఈ మూడు మాసాల్లో జిల్లాలలో 1300 ఎకరాల్లో కూరగాయల సాగు పెరిగింది. 1500 పౌన్లు విత్తులు ఉచితంగా పంచారు. కూరగాయలు పైరు చెయ్యకుతూహలపడే వారందరికీ వ్యవసాయ శాఖవారు సహాయ పడతారనీ, ఇదంతా సస్యాభివృద్ధి కార్యక్రమం క్రింద జరుగుతుందనీ మద్రాసు ప్రభుత్వ ప్రకటన చెబుతోంది.

పిల్లలకు, పిల్లతల్లులకు పాలు

పట్టణంలోని రెండేళ్లలోపు పిల్లలకూ చూలింతలకూ, బాలింతలకూ, మూడు శిశు రక్షణాలయాల ద్వారా (కార్పొరేషనులో) పాలు పంచటానికి మద్రాసుప్రభుత్వంవారు నిశ్చయించారు. గర్భిణిలో ఉన్నప్పుడు ఆరుమాసాలు పురుడువచ్చాక రెండుమాసాలు పాలు ఉచితంగా ఇస్తారు. గవర్నమెంటు గ్రాంటు వస్తుందనే ఆశతో కమీషనరు ఓకొక్కచోట 200 శేర్లు పాలు చొప్పున 5 చోట్ల ముందు పంచిపెడతారు. సహకారసంఘ (పాల) యూనియన్ ద్వారా రోజుకు 1,500 శేర్లు పాలు అవసరమని రిజిస్ట్రారు చేసిన స్కీమును ప్రభుత్వంవారు మెచ్చారు. పాల సహకార సంఘాలకు పశువులు కొనటానికి ఒక్కలక్షా 20 వేలు వడ్డీలేని అడ్వాన్సు ఇస్తారు.

హిందీప్రచార సభాప్రశంస

డా॥సయ్యద్ మహ్మద్‌గారు జూన్ 1 తే దక్షిణ భారత హిందీ ప్రచారసభను సందర్శించారు. శ్రీ బద్దు జగన్నాథదాసుగారు, మోటూరి సత్యనారాయణగారలు స్వాగతమిచ్చారు. డా॥ సయ్యద్ మహ్మద్ గారు డా॥ భాగీ హిందీ ప్రచార సభవారు ఉర్దూహిందీ సమస్యనుచక్కగా పరిష్కరించి ఉత్తరాదివారికి ఆదర్శమార్గం చూపారన్నారు. శ్రీ మోటూరి సత్యనారాయణగారు హిందూస్తానీ సమావేశమప్పుడు వార్ధాలో చేసిన ఉపన్యాసాన్ని అంతా యెప్పుడవగా ప్రశంసించారన్నారు.

జీవనసూచిక

చెన్నపట్నంలో మే 26 తేదీతో ఆఖరయ్యే వారంలో కార్మికుల జీవనసూచిక 222 దగిరే ఉండిపోయింది.

అగ్నిదాహం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, మే 28: కొల్లపిట్టలోని సుమారు నలుబది నాలుగు యిండ్లు మే 25 న తగులబడినవి. ఆ కుటుంబీకులకు ఈ సందర్భమున ఒక పూట శ్రీ మాగ్గాని సూర్యనారాయణగారున్ను, రెండవపూట శ్రీ అద్దేపల్లి నాగరాజు బ్రదర్సువారున్ను చెరివకడూబది రూపాయలు ఖర్చుపెట్టి క్షేమసమాజంవారి యాజమాన్యమున భోజ్యములిప్పించిరి.

న్యూయార్కు దూదిమార్కటు

న్యూయార్కు, జూన్ 2:

న్యూయార్కు దూది: జూలై 22.97/22.98 ఆక్టోబరు 22 66 /22.66 డిసెంబరు 22.55 / 22.55 జనవరి 22.52 / 22.52 మార్చి 22.46 / 22.48 మే 22.41 / 22.41 జూలై 22.28 / 22.28 అక్టోబరు 21.54 / 21.54 డిసెంబరు ...

మిడ్లింగ్ హోజరు	23.45
అక్టోబరు (గరిష్ఠధర)	22.69
(కనిష్ఠధర)	22 65

బర్మాలో మిత్రబలాల గొప్ప విజయాలు

శత్రుసేనల మొండి ప్రతిఘటన

క్యాండి, జూన్ 2: బర్మా యుద్ధరంగమున అన్నిచోట్లలో బ్రిటిష్ భారతీయ సైనికులు గొప్పవిజయాలు సాధించారని ఏ. పి. ఐ. యుద్ధవిలేఖరి మైకేల్ మాడ్డానా వ్రాస్తున్నాడు.

'పేర్వేరు స్థలాలలో చింద్వర వందరగా నీలిపోయియున్న జపాను సేనలు మిత్రబలాల రక్షణలను భేదించుకొని తూర్పు బర్మాలోకి తప్పుకొనిపోవటానికి పలు చోట్లలో బలమైలదళాలుగా చేరి యత్నిస్తున్నారు. చెదరిపోయిన శత్రుబలాలు కొన్ని చోట్లలో చేరుచుండుటవల్ల వారిని హతమార్చటానికి మిత్రబలాలు అడవులు కొండప్రదేశాలను వెదకవలసిన అగత్యం లేకపోవుచున్నది.

గత వారంలో శత్రుసైన్య ముఠాల సంఖ్యలు పెరిగినందున వారి ప్రతిఘటన కూడా హెచ్చింది. కామా అనేస్థలంలో మిత్రబలాల శ్రేణిని భేదించుకొని పోవటానికి 3000 శత్రుసైనికులు ప్రాణాలపై ఆశవదలుకొని యత్నించిన విధమునే శత్రుసైనికులు పలుస్థలాల్లో ఆవేశంతో పోరాడుతున్నారు.

కాలా సోపానమనే స్థలమును మిత్రబలాలు పట్టుకొనగలిగినందున బర్మాలో కొంత గుర్తుమైన స్థలమును దాటగల్గినారు. ఈకాలా సోపానాలు 3000 అడుగుల ఎత్తునకు అక్కడికొండలకును పాన్ మెట్టుభూములకు మధ్యనున్నవి. ఇక్కడ పోరాటం అతి దుర్ఘటముగా నుండినది.

ఐరావతి తూర్పున శత్రువుకు ఓటమి

ఐరావతి తూర్పున ప్రోమకు 17 మైళ్లు ఉత్తరాన కామాపలాయనమార్గంలోనే మన సేనలు శత్రువుకు గొప్పఓటమి విధించారు. ఇక్కడ 1221 మంది శత్రుసైనికులు హతులైనారు.

టంగూమాబ్బి రోడ్డులో మనవారు శత్రుసేనలను సాన్ కొండల లోకి మరికొంత దూరం తరిమివేశారు.

సయాం సింధుశాఖలో సటాహిచ్ అనే శత్రుకాకా స్థావరం మీద మిత్రబలాలు నిన్న దాడి జరిపినవి. ఒక శత్రు వర్తకనావ మునిగినది. చాంగ్ కాకా సింగపూరు రైలుమార్గం మీద కూడా దాడులు జరుపబడెను. (అ. ప్రె.)

31,946 మంది

ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులు

1945 సం॥లో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు 31,946 మంది హాజరయ్యారు. ఇందులో 2,772 ఆడపిల్లలు 491 స్కూళ్ల పిల్లలు 441 సెంటర్లలో పరీక్షకు కూర్చున్నారు. 30,844 మందిని పరీక్షించారు. 29,118 మంది విశ్వవిద్యాలయ కోర్సులకు అనువైన విషయాలు తీసుకున్నవారు. వీరిలో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు 8,603 మంది మద్రాసు విశ్వవిద్యాలయంవారు 20,515 మంది ఉన్నారు. వీరిలో ఆంధ్ర ప్రాంతంలో 3,794 మంది మద్రాసు విశ్వవిద్యాలయంలో 12,363 మంది విశ్వవిద్యాలయ కోర్సులకు అర్హులుగా ప్రకటించబడినారు.

కంప్లీంటు చేసిన ఎస్. ఎస్. ఎల్. సి. ల పుస్తకాలు స్కూళ్లకు జూను 10 వ తేదీ ప్రాంతాల చేరుతాయి.

వివాహము

మగుర, మే 30: రంగనూలు వర్తకులును, ముగ్గం అరాన్ కో ప్రొప్రయిటరును అగు శ్రీ యం. కె. సుందరరామయ్యరుగారి కుమారుడు దేవదాసునకును, మగుర పారిశ్రామిక ప్రముఖులలో నొకరగు కె. యస్. శేషయ్యరుగారి చెల్లెలు ధనలక్ష్మికిని మే 25 న వివాహము జరిగినది.

ఒ. వి.

మదరాసు రేడియో

జూన్ 5 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.30, సా॥ 5.30 టి. యస్. జ్ఞానాంబాళ్. మ॥ 2-10 యస్. ఆర్. చెనెగల్. మ॥ 2.30 కళ్యాణి పద్మనాభన్. మ॥ 3-0; సా॥ 4.30 ఆర్. ఆర్. మూర్తి. రా॥ 8-0 టి. కృష్ణ అయ్యంగారు. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7.40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 పూర్వరంగం తెలుగులో కమిరిపాటి కాపేశ్వరరావు నాటకం. సా॥ 7.30 తెలుగులోవార్తలు. 7-45 గ్రామీయులకు తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 టి. యస్. కుట్టలింగంపిళ్లై సా॥ 6.0 పి. ఆర్. యస్. మణి (మురళి) రా॥8-0 మదరాసుకోవలె రా॥10-0 రికార్డులు.

అన్నిమతముల పరమార్థము ఒక్కటే

మహాత్ముని ధర్మోపన్యాసము

పంచగిని, జూన్ 2: నేటిసాయంకాల ప్రార్థనలను గాంధిమహాత్ముడు బట్టా పార్సీ బాలికోపాధ్యాయశాలలో జరిపెను. పాఠశాల బాలికలు పాడిన ఒక పార్సీగీతము మహాత్ముని తన్మయుని గావించెను.

'భగవంతుని శరణు వేడినయెడల మేలు తప్ప అన్యమేమియువాటిల్లదు. భగవంతుని యిచ్ఛామాత్రమున మునిగిపోవుచున్నవాడు పైతము రక్షింపబడును.' అని ఈగీతము యొక్క అర్థమని మహాత్ముడు చెప్పెను. ఇది, హిందువుల పురాణములయందలి గజేంద్రమోక్షణకథను జ్ఞాపకము చేయుచుండెననిన్నీ, అన్ని మతముల గమ్యస్థానము ఒకటేనని యిందువల్ల మనము నీతి నేర్చుకొనవలసి యున్నదనిన్ని మహాత్ముడు చెప్పెను.

ప్రార్థన లైనతరువాత హరిజనవిధికి ద్రవ్యము సమర్పింపవలసినదని మహాత్ముడు కోరెను. (అ. ప్రె.)

'చేకాగితము వాడుము'

పంచగిని, జూన్ 2: 'చేతితో తయారుచేయబడిన కాగితమును మాత్రమే వాడుము. ఇట్లు చేయవలసినదని మీమిత్రులను కోరుము' అని తనసందేశమునకై వచ్చిన ముస్సూరు కాశీ హిందూ విశ్వవిద్యాలయ విద్యార్థులకు నేను మహాత్ముడు సలహా నొసంగెను. ఈ విద్యార్థులు మహాత్ముని సందేశమునకై మిల్లులలో తయారైన కాగితాల పుస్తకములను యివ్వగా మహాత్ముడు పైవిధముగా సలహా నిచ్చెను. (అ. ప్రె.)

అసఫాలీ ఆరోగ్యాభివృద్ధికై ప్రార్థన

న్యూఢిల్లీ, జూన్ 2: అసఫాలీగారి స్థితికి ఆందోళన నెల్లడించునట్టియు, త్వరలో వారు తొల్లింటి ఆరోగ్యము బడయుగాక యని భగవంతుని ప్రార్థించునట్టి తీర్మానము నొకదానిని నేడిచ్చట జరిగిన మహాసభవారుగావించిరి. సభ గాంధిమైదానములో జరిగెను. జమైతుల్ ఉలేమా హింద్ ఉపాధ్యక్షులగు మౌలానా అహమ్మద్ సయ్యద్ గారు అధ్యక్షతవహించిరి. జబ్బుగానున్న భర్తకు ఉపచారము చేయవలసినదనుగాను శ్రీమతి అరుణ అసఫాలీ సతిపై జారీచేసిన అరెస్టువారంటును ఉపసంహరింపకోనవలసినదని సభవారు ప్రభుత్వమును కోరిరి. అ. ప్రె.

పండిత నెహ్రూకు ద్రవ్య సమర్పణము

ఇంగ్లండులో వసూళ్లకై యేర్పాట్లు

బొంబాయి, జూన్ 2: పండిత జవహర్‌లాల్ నెహ్రూగారికి భారతజాతి పక్షమున రొక్కపు సంచి సమర్పించుటకై యేర్పాట్లు జరుగుచున్నవి. ఇందుకుగాను బ్రిటనులో వసూళ్లను యేర్పాట్లుచేయు ఉద్దేశ్యముతో భారత నాయకులతోను, సలుపురు బ్రిటిష్ అభిమానులతోను కూడిన సభ ఒకటి యిటీవల లండనులో జరిగెనని భారతదేశములో నిధివసూలుకు యేర్పాట్లు చేయుచున్న ఆర్. కే. కరాంజియా గారికి వచ్చిన కేబిలువార్తవల్ల తెలియుచున్నది.

ఈసభవారు పరిపాలనా సంబంధమగు పనిని లండనునందలి భారతమహిళాసంఘమువారికి వదలిరి. దీనికి శ్రీమతి జే. కే. హిందూసతి అధ్యక్షురాలు. వసూళ్లుచేయుటకు సభవారు ప్రత్యేకంగా ఒకఉపసంఘమేర్పరిచిరి.

నిధికి విరివిగా ద్రవ్యము సమర్పింపవలెనని విజ్ఞప్తి గావించినవారిలో లెజినాల్డు సాలెన్సన్, శ్రీకృష్ణమీనన్ గారలు కలరు. (అ. ప్రె)

దక్షిణ కైషూదీవిపై బాంబులు

శత్రు స్థావరాలకు అపార నష్టం

లండన్, జూన్ 2: జపాను నడిగడ్డగాని దక్షిణ కైషూపై 200 అమెరికన్ వాకావాహక విమానాలు యీబాళ ఉదయం రెండుగంటలనేపు దాడి గావించెనని టోకియో రేడియో ప్రకటించెను. ఈ బాంబుల తాకిడివల్ల నష్టాలు వెనుక 1923 సం॥ లో సంభవించిన గొప్ప భూకంపంవల్ల కలిగిన నష్టాలను మీరిపోయిన దని జపానువార్తాసంఘం తెలుపుచున్నది. ఇటీవల జపాను ప్రధాన నగరాలపై జరుగుచున్న మిత్ర విమాన దాడుల ఉధృతం దెనగిన ప్రవర్ధమానమగుచుండుటచేత శత్రులక్ష్యాలకు అపార నష్టాలు కలుగుచున్నవి. (రాయిటరు)

దేనా బ్యాంక్

మద్రాసు బ్రాంచి ఆరంభము

దేవనగర్ నాన్‌జీ బ్యాంకింగ్ కంపెనీ లిమిటెడ్ వారు తే 5-6-45 మంగళవారం నాడు మద్రాసులో ఒక బ్రాంచి తెరిచినదరు. దేనా బ్యాంకు కిప్పుడు 42 బ్రాంచీలుండును.

ప్రకటన

కృష్ణా జిల్లాబోర్డు సెకండరీ పాఠశాలలలో ప్రయివేటు విద్యార్థుల ప్రవేశ పరీక్ష 1945 జూన్ నెల 27,28,29 వ తేదీల జరుపబడును. ప్రవేశరుసుము, ఫైంబేబుల్ తదితర వివరములన్నియు ఆయా ప్రదేశముల సెకండరీ పాఠశాలల యందు జూన్ 19 వ తారీఖులోపల తెలిసికొనవచ్చును.

కృష్ణాజిల్లాబోర్డు ఆఫీసు. చిలంబలూరి. 29-5-45 | ఎం. హనుమాయ్యా, ప్రెసిడెంటు.

కావలెను

తే 30-6-1945 దీ లోపుగా చేరునట్లు ఈ హాస్పటలులో 'క్లర్కు' ఉద్యోగమునకు దరఖాస్తులు పంపించవచ్చును. నెలబడి జీతము రూ 60-0-0. ఇతర వివరములకు, Fort st. GEORGE GAZETTE (PART II) d. 22-5-'45 పేజీ 357 చూడుము.

సింగం కాట్టి హౌస్టిలు విశాఖపట్టణము. 28-5-1945. | ఆర్. మహాదేవన్, సూపరింటెండెంటు.

సింతెటిక్ హైడ్రోక్లోరిక్ ఆసిడ్

సర్ఫేట్సు, తదితర మలినములు యేమాత్రము లేకుండ, మెట్టూర్ కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు గొప్ప వ్యాపారవిలువ గలిగిన సింతెటిక్ హైడ్రోక్లోరిక్ ఆసిడ్ యిప్పుడు తయారుచేసియున్నారు. ఈ విషయము నేతమిల్లులకు, చలవచేయువారికి, అద్దకము వేయువారికి ముఖ్యముగా ముదావహమై యుండగలదు.

మొత్తముగా తీసికొనువారికి ప్రత్యేక షరతులు.

వివరములకు:

ది అలయిడ్ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్సు, లిమిటెడ్.

121, ఆర్మీనియన్ వీధి, మద్రాసు లేదా, తిరుచునాపల్లి, సేలం, మెట్టూరుడాం, కోయంబత్తూరులలో వారి డిపోలు.

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan
(G. I. P. Rly.)

—ఫిలిపిన్ (సవాయి) గనేరియా చిటికాలు—
పూర్తిలక్షణములు, మందులుగల ప్రస్తుతమున సంహారకు రిప్లయికార్డు పంపుదురు. తీర్చిందిన అపాయము. నెలరోజులకు సవాయి సంజీవిమాత్రలకు ఖర్చుతోసహా రు. 5/9. గనేరియా సంజీవిమాత్రలకు రు 4/9/- మనియార్డరు పంపవలెను. అమోఘము. యిద్దాపత్యము.
సంజీవిఫార్మసీ H.O. బెజవాడ. గవర్నరుపేట.

"గనోక్వెల్"
అన్ని సెగలను అద్భుతముగ తగ్గించును. ఇతరౌషధములకంటె మంచిది. అన్నిచోట్ల దొరకును.
ఈశ్వరఫార్మసీ, సబ్ ఆఫీసు, రాజమండ్రి.

మీరేల సన్నపడి ఆరోగ్యమును పెంపొందించుకొనగూడదు

ప్రతిదినము రాత్రి రెండుబైల్ బీన్సు పుచ్చుకొనవలెను మాత్రమును అనుసరించిన ఉపవాసములు చేయకుండ, లేక ఎక్కువ వ్యాయామము చేయకుండ మీరు ఆరోగ్యముగను, బక్కపల్చగాను, అందముగను నుండవచ్చును.

బైల్ బీన్సు మీకు ఒక్కదినములోనే గుణమును కలిగించును. త్వరలోనే మీయొక్క స్థూలశరీరములో మార్పు కాన్పించును. అందుచేత ప్రతివారు ఆశ్చర్యపడునట్లు యీ బైల్ బీన్సువల్ల, నిద్రించుచు, సన్నపడుదు.

ప్రతిదినము 10,00,000 కు పైగా బైల్ బీన్సు అమ్ముబడుచున్నవి.

మందులవర్తకు లందరు బైల్ బీన్సును అమ్ముదురు.

కొత్త స్టాకులు వచ్చినవి,
లోకల్ ఏజంట్లు:-దాదా & కో, పి.టి. మద్రాసు.

బైల్ బీన్సు పనిచేయు విధము:— బైల్ బీన్సు వనస్పతిపదార్థములచే తయారుచేయబడుటచే, సుఖముగా ప్రతిక్రియ సేవించవచ్చును. అవి క్రమమును బలపర్చి, సుఖవిరేచనమగునట్లు చేయును. ఇదేవిధముగా శరీరమునకు ఆరోగ్యమును, ఆనందమును కల్గజేయును.

BILE BEANS
బైల్ బీన్సు మీ ఆరోగ్యమును, అందమును వృద్ధిచేయును.

బియ్యం, పిండిమిల్లు యజమానుదారు యెమెరీ వాడుకదారు లందరికి
"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ
"అలిరాక్సు" సరియైన యెమెరీ
"అలిరాక్సు" నవ్వయి డిపార్టుమెంటువారిచేతను, ఇండియన్ రైల్వేలచేతను, వైద్యశాఖవారిచేతను ఆమోదింపబడి కొనబడుచున్నది. తయారుచేయువారు:
THE SHEVROY BAUXITE PRODUCTS CO., Ltd., Yercaud P. O.
ఇతర వివరములకు:—
M/s. GORDON WOODROFFE & CO., (Madras) Ltd.,
Post Box No 42. MADRAS.

కురుపులను త్వరగా మాన్పుకొండి
చీముపట్టి బాధకరమైనకురుపులు పోగొట్టుటకు వచ్చును:— వాటిని వేడినీటితోను, కూటికూర పప్పు Cuticura Soap తోను కడిగి కూటికూర ఆయింటుమెంటు Cuticura Ointment ను కురుపుపైన రాయుడు.

కూటికూర ఆయింటు మెంటు
CUTICURA OINTMENT

వజ్రములు
సురజ్‌మల్
313, ఎస్‌ప్లనేడ్ మద్రాస్.

కంట్రోలు ధరపైన
EVEREADY
TRADE-MARK
ఎవరెడి సెల్లు మరియు బ్యాటరీలు

చిల్లర ధరవారికి లోకు ధరలు:—	నెంబర్లు 950, 935, మరియు 712 ఒక గ్రోసునకు	నెం. 703 100ముక్కలకు
కలకత్తా, బొంబాయి, మద్రాసు, కొచ్చిన్, ఢిల్లీ మరియు కరాచీలయందు కొనువారికి చిల్లర ధరలు.	ఒక్కొక్కటి రూ. 0-4-6	రూ. 0-14-6.
పేరు దోష్లియందు చిల్లర ధరలు	.. రూ. 0-5-0	రూ. 0-15-0.

కలకత్తా, బొంబాయి, మద్రాసు, కొచ్చిన్, ఢిల్లీ మరియు కరాచీల తప్ప ఇతర సిటీలలో హోల్ సేల్ డీలరుచేత తెలిపిన లోకు ధరకు రైల్వేఛార్జి, టర్మినల్‌టాక్సు, లేటా, అస్ట్రాయ్ చార్జీలు చేర్చవచ్చును.

హెచ్చుగా చెల్లింపవద్దు

NATIONAL CARBON COMPANY (INDIA) LIMITED.
CALCUTTA · BOMBAY · MADRAS · COCHIN · DELHI AND KARACHI.
HAS 61/5

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras.